## సోషలిజమే అంతిమ పరిష్కారం
సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు 5

# నిజం చెపుతాం
Nijam Cheputham తెలుగు దినపత్రిక

## ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా న్యాయ వాదులకు 40 గంటల మధ్యవర్తిత్వ శిక్షణ
జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత 5

సూర్యాపేట | బుధవారం | 19-06-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 115 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## హ్యాట్రిక్ విజయంతో మరోమారు ప్రధానిని చేశారు

- మీ ఆశలను వమ్ము చేయకుండా పనిచేస్తా
- గంగామాత దత్తతతీసుకోవడంతో మీలో ఒకడినయ్యా
- వారణాసిలో పర్యటించిన ప్రధాని మోడీ
- పిఎం కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల
- 20వేల కోట్లు విడుద లచేసిన ప్రధాని మోడీ

వారణాసి,జూన్18( నిజం చెపుతాం న్యూస్ )

గంగా మాత తనను దత్తత తీసుకుందని, అందుకే తాను వారణాసివాసుల్లో ఒకరినయ్యానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కాశీ ప్రజలు తనను ఎంపీగా ఎన్నుకోవడమే కాకుండా వరుసగా మూడోసారి ప్రధానిని చేశారని అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం ప్రజాస్వామ్య దేశాల్లో మాత్రమే సాధ్యమన్నారు. 60 ఏళ్ల క్రితం ఇది జరిగిందని, అప్పటి నుంచి ఏ ప్రభుత్వం కూడా ఇప్పుడు సాధించిన హ్యాట్రిక్ సాధించలేదని చెప్పారు.ఎప్పటిలాగే ప్రజల కలలు, ఆంక్షాలను పండిచేందుకు తాను రేయింబవళ్లు పనిచేస్తానని చెప్పారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా మూడోసారి వారణాసి ఎంపీగా మోదీ గెలిచిన తర్వాత తన నియోజకవర్గంలో మంగళవారంనాడు తొలిసారి పర్యటించారు.

మిగతా 2వ పేజిలో..

# ఐటిఐలలో ఇక ఆధునిక శిక్షణ

- ఐటిఐలను ఐటిసిలుగా మార్పు
- టాటా టెక్నాలజీస్ లిమిటెడ్‌తో పదేళ్లకు ఒప్పందం
- విద్యార్థుల్లో ఆధునిక నైపుణ్యాలను కల్పించే లక్ష్యం
- సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ
- మల్లేపల్లి ఐటిఐ అధునీకరణ కేంద్రానికి శంకుస్థాపన




హైదరాబాద్,జూన్18( నిజం చెపుతాం న్యూస్ )

ప్రస్తుతం ఐటీఐల్లో విద్యార్థులకు నేర్పించే నైపుణ్యాలు ఉపయోగం లేకుండా పోయాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ పడ్డారు. 50 ఏళ్ల నాటి నైపుణ్యాలను ఐటీఐల్లో నేర్పిస్తున్నారని, అప్ గ్రేడ్ కావాల్సిన అవసరం ఉందన్నారు. ఐటీఐలను ఐటీసీలుగా మారుస్తున్నామని ప్రకటించారు. ఇందుకోసం టాటా సంస్థ సహకారం తీసుకుంటున్నామని వెల్లడించారు. విద్యార్థులు, నిరుద్యోగులను నా కుటుంబ సభ్యులుగా భావిస్తున్నానని వివరించారు. తన ఆలోచనల నుంచి వచ్చిందే ఏటీసీ సెంటర్స్ అని పేర్కొన్నారు. మేం పాలకులు, మీరు బానిసలు అనే ఆలోచన లేదు. మేం సేవకులం అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 40 లక్షల మంది యువతీ యువకులు ఉపాధి లేక రిక్రూట్‌మెంట్ బోర్డుల చుట్టూ తిరుగుతున్నారు. సర్టిఫికెట్ ఉంటే సరిపోదు సాంకేతిక నైపుణ్యం ఉండాలి. సాంకేతిక నైపుణ్యం ఉంటే ఉపాధి లభిస్తుందని విశ్వసిస్తానని అన్నారు. సర్టిఫికెట్స్ జీవన ప్రమాణాలు పెంచవు. గల్ఫ్ దేశాలకు వలసలు వెళ్లకుండా ప్రభుత్వం ఉపాధి గ్యారంటీ ఇస్తుంది. టాటా సంస్థ సహకారంతో సాంకేతిక నైపుణ్యాల కోసం రూ.2,324 కోట్లతో 65 ఐటీఐలు ఐటీసీలుగా మారుస్తున్నాం. విద్యార్థుల శిక్షణ కోసం ముందుకు వచ్చిన టాటా యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఐటీ రంగంలో ప్రపంచంలో తెలుగు వారు పోటీ పడుతున్నారు. మధ్య తరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చే విద్యార్థులకు శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పించడమే మా బాధ్యతని అన్నారు. రాష్ట్రంలో గల 65 ఐటీఐలను అధునాతనంగా తీర్చిదిద్దుతాం. నైపుణ్యాలను నేర్పించి నిరుద్యోగులకు భరోసా కల్పిస్తాం. విద్యార్థిని విద్యార్థులు ఐటీఐల్లో చేరాలి.

మిగతా 2వ పేజిలో..

## స్మార్ట్ సిటీ పనుల్లో అవకతవకలు

- ఎవరినీ వదిలేది లేదన్న మంత్రి పొన్నం
- కరీంనగర్ మున్సిపాలిటీ పై సమీక్షా సమావేశం

కరీంనగర్,జూన్18( నిజం చెపుతాం న్యూస్ )

బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ పెద్దలు కరీంనగర్ అభివృద్ధిని విస్మరించారని విమర్శించారు. ఇక్కడ కేబుల్ బ్రిడ్జి ఎందుకు నిర్మించారో అందరికీ తెలుసు అని వివరించారు. లండన్ అందాలని ఆగం చేశారని విరుచుకుపడ్డారు. స్మార్ట్ సిటీ పనుల్లో అవకతవకలు జరిగాయని గుర్తుచేశారు. జంక్షన్ల పేరుతో అంచనాలు పెంచారని వివరించారు. గతంలో జరిగిన తప్పుల గురించి ఆరా తీస్తున్నామని వెల్లడించారు. విజిలెన్స్ విచారణ జరుగుతోందని..

మిగతా 2వ పేజిలో..

## కించిత్ తప్పు జరిగినా చర్యలు తీసుకోవాలి

- విద్యార్థుల ఆందోళనలపై స్పందించాలి
- తప్పు జరిగితే చర్యలకు వెనకాడరాదు
- జాతీయ పరీక్ష మండలిపై సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ,జూన్18((( నిజం చెపుతాం న్యూస్ )

వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ, అవకతవకలు జరిగాయంటూ వస్తోన్న వార్తలతో దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో వీటిని నిర్వహిస్తోన్న జాతీయ పరీక్ష మండలిపై భారత సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా మండిపడింది. ఎక్కడైనా 0.001 శాతం నిర్లక్ష్యం ఉన్నా.. దాన్ని సకాలంలో పరిష్కరించాలని స్పష్టం చేసింది. పరీక్ష నిర్వహిస్తున్న సంస్థగా.. న్యాయంగా వ్యవహరించాలి. ఏదైనా తప్పిదం జరిగితే.. తప్పు జరిగిందని అంగీకరించాలి. ఈ చర్యలు తీసుకోనున్నాం అని వివరించాలి. కనీసం అదైనా మీ పనితీరుపై విశ్వాసం కలిగిస్తుందని ఎన్టీఏకు సుప్రీం ధర్మాసనం పేర్కొంది. దేశంలోనే అత్యంత కఠినమైన పరీక్షకు సిద్ధమయ్యేందుకు విద్యార్థులు పడే శ్రమను మరిచిపోకూడదని తెలిపింది. వ్యవస్థను మోసం చేసే వ్యక్తి వైద్యుడైతే.. సమాజానికి ఎంత హానికరమో ఆలోచించాలని వ్యాఖ్యానించింది. ఈ ఏడాది మే నెలలో నిర్వహించిన నీట్ పరీక్షను రద్దు చేయాలని దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ విక్రమనాథ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టీలతో కూడిన వెకేషన్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది. ఎన్టీఏ నుంచి సకాలంలో చర్యలు ఆశిస్తున్నామన్న ధర్మాసనం.. తదుపరి విచారణను జులై 8న చేపడతామని తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం.. నీట్-యూజీ (2024) పరీక్ష పవిత్రతకు విఘాతం కలిగిందని వ్యాఖ్యానించింది. దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎన్‌టీఏపైనే ఉందని తెలిపింది. ప్రశ్నపత్రం లీకేజీ, ఇతరత్రా అక్రమాలు జరిగినందున ఈ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లకు సమాధానం ఇవ్వాలని కేంద్రం, ఎన్‌టీఏలను ఆదేశించింది. అయితే, ఎంబీబీఎస్, బీడీఎస్, ఇతర కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే కౌన్సెలింగ్ ప్రక్రియను నిలిపివేసేందుకు మాత్రం నిరాకరించిన సంగతి తెలిసిందే.



## సచివాలయంలో డిప్యూటి సిఎం సందడి

- పవన్ కళ్యాణ్‌ను సాదరంగా ఆహ్వానించిన సిఎం చంద్రబాబు
- ఏకాంతంగా పలు అంశాలపై చర్చ
- తన కార్యాలయ సిబ్బందితో పరిచయం
- క్యాంప్ కార్యాలయం పరిశీలించిన పికె

అమరావతి,జూన్18 ( నిజం చెపుతాం న్యూస్ )

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ భేటీకి సచివాలయం వేదిక అయ్యింది. బుధవారం నాడు డిప్యూటీ సీఎంగా, మంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో ఇవాళ సెక్రటేరియట్‌కు వెళ్లి చాంబర్‌ను చూడటం, సంబంధిత శాఖ ఉన్నతాధికారులను పవన్ పరిచయం చేసుకున్నారు. సుమారు గంటన్నర పాటు సెక్రటేరియట్‌లో గడిపిన సేనాని.. రెండో బ్లాక్‌లో ఉన్న తన చాంబర్‌ను నిశితంగా పరిశీలించారు. అనంతరం మొదటి బ్లాక్‌కు వెళ్లిన పవన్.. సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు.

డిప్యూటీ సీఎంకు సాదర స్వాగతం పలికిన సీఎం, ఆలింగనం చేసుకున్నారు. అనంతరం పేషీలో కూర్చోని సరదాగా ముచ్చటించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలు చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది. భేటీ కావడానికి వచ్చిన పవన్‌కు సీటులో నుంచి లేచి ఎదురెళ్లి మరీ.. ఆలింగనం చేసుకున్న సీఎం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా.. సీఎం చాంబర్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక చిహ్నం చూపించిన పవన్.. 'మీరు ఆ గుర్తుకు హుందాతనం తెచ్చారు సార్' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలకు చంద్రబాబు స్పందిస్తూ 'ధన్యవాదాలు పవన్' అని అన్నారు.



## అస్సాంలో వరదల బీభత్సం

- వరదల్లో చిక్కుకున్న పలు జిల్లాలు
- వరదలకు నిరాశ్రయులైన 6వేల మంది

అస్సాం,జూన్18( నిజం చెపుతాం న్యూస్ )

అస్సాంలో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. వరదల్లో దాదాపు లక్షకు మందికి పైగా ప్రభావితమయ్యారని అస్సాం స్టేట్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ తెలిపింది. సోమవారం నాటికి ఎనిమిది జిల్లాల్లో బాధితుల సంఖ్య 1.05లక్షలు అని పేర్కొంది. వరదలు, తుఫానుల కారణంగా బక్సా, బార్‌పేట, దర్రాంగ్, ధేమాజీ, గోల్ పరా, కరీంగంజ్, నాగావ్, నల్బరీ జిల్లాల్లో 1,05,700 మందికి పైగా బాధితులు నిర్వాసితులయ్యారు. అత్యధికంగా కరీంగంజ్‌లో 95,300 మంది వరదలకు ప్రభావితులయ్యారని పేర్కొంది. తీవ్రంగా దెబ్బతిన్న ఇతర జిల్లాల్లో చాలామంది నిర్వాసితులయ్యారు. నాగావ్‌లో 5వేల మంది ప్రభావితమయ్యారని, 3,600 మందిపైగా దేమాజీ వరద నీటిలో కొట్టుమిట్టాడుతున్నారు. రాష్ట్రంలోని నాలుగు జిల్లాల్లో దాదాపు 6వేల మందికి పైగా వరదల్లో చిక్కుకున్నారు. అలాగే ఈ ఏడాది వరదలు, కొండచరియలు విరిగిపడటం, తుఫాను కారణంగా మరణించిన వారి సంఖ్య 34కి చేరిందని అస్సాం స్టేట్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ అథారిటీ తెలిపింది.

## కెసిఆర్‌పై, బిఆర్ఎస్‌పై బురదజల్లే యత్నం

- విచారణల పేరుతో పాలన పక్కదారి
- కెసిఆర్‌ను అరెస్ట్ చేయించే తొందరలో బిజెపి
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ జగదీశ్ రెడ్డి

హైదరాబాద్,జూన్18(( నిజం చెపుతాం న్యూస్ )

గత ప్రభుత్వంపై నిందలు వేయడానికి, మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై బురద జల్లాలన్న స్వార్థ రాజకీయంతో విచారణ కమిషన్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మాజీ మంత్రి , ఎమ్మెల్యే జి .జగదీష్ రెడ్డి అన్నారు. పాలన పక్కన పెట్టి విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో జగదీష్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ... నాలుగు అంశాల్లో ఎక్కడా చిన్న తప్పు లేదని, ఒక్క రూపాయి కూడా నష్టం జరగలేదని అర్థమైందని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్‌తో మీడియా సమావేశం పెట్టించి గతంలో కాంగ్రెస్, బీజేపీ నేతలు మాట్లాడిన మాటలు చెప్పించారని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ తెలివి తక్కువతనం, మూర్ఖత్వంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేయాలని బీజేపీకు తొందరగా ఉన్నట్లుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీజేపీ వేరు కాదని... సీఎం రేవంత్ రెడ్డి, బండి సంజయ్ కలిసి పని చేస్తున్నారని ఐదేళ్లుగా చెబుతున్నామని జగదీష్ రెడ్డి పేర్కొన్నారు.ప్రజల్లో తప్పుడు సంకేతాలు పంపే ప్రయత్నం చేశారు. కేసీఆర్ తన లేఖలో అన్ని అంశాలను స్పష్టంగా వివరించారు, ప్రజలకు అన్ని విషయాలు స్పష్టంగా అర్థమయ్యాయి. కమిషన్‌కు ఎలాంటి ముందస్తు అభిప్రాయాలు ఉండరాదు. దురదృష్టవశాత్తూ కమిషన్ తన ఉద్దేశాన్ని ముందే బయట పెట్టింది. వాస్తవానికి జస్టిస్ నరసింహారెడ్డి విచారణకు అంగీకరించి ఉండాల్సింది కాదు. కేసీఆర్ విషయంలో ఏమీ తేల్చలేమని చెప్పి... రాష్ట్ర ప్రభుత్వం మీడియాకు లీకులు ఇచ్చింది. ఛత్తీస్‌ఘడ్ ఒప్పందంతో రూ. 6000 కోట్ల నష్టం కాదు.. అంతకు మించి లాభం జరిగింది. లీకులను సమర్థించేలా కొందరితో ఈ రోజు మాట్లాడించారు.



మిగతా 2వ పేజిలో..

## అన్నదానం కోసం 18 లక్షల రూపాయల విరాళం

మిగతా 3వ పేజిలో..

# ఐటిఐలలో ఇక ఆధునిక శిక్షణ

➢ మొదటి పేజి తరువాయి

ఈ శాఖ తన వద్ద ఉంటుంది. నేనే స్వయంగా పర్యవేక్షిస్తా. ప్రతి నెలా సమీక్ష నిర్వహిస్తా అని' సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మల్లేపల్లి ఐటీఐ ప్రాంగణంలో ఐటీఐ స్కిల్ డెవలప్‌మెంట్ అప్ గ్రేడేషన్ ప్రాజెక్టుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో టాటా టెక్నాలజీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా యువతను తీర్చిదిద్దేందుకుగానూ ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా (ఏటీసీ) మార్చాలని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలోని 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్‌తో పదేళ్లకుగానూ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేస్తారు. ఆధునిక పరిశ్రమలకు అవసరాలకు అనుగుణంగా ఏటీసీల్లో యువతకు శిక్షణ ఇస్తారు. ఇందుకోసం ఏటీసీల్లో అధునాతన సామగ్రి, సాంకేతికత ఏర్పాటు చేస్తారు. శిక్షణ ఇచ్చేందుకు 130 మంది నిపుణులను టీటీఎల్ నియమిస్తుంది. ఏటీసీల్లో ఏటా 15,860 మందికి ఆరు రకాల దీర్ఘ కాల (లాంగ్ టర్మ్) కోర్సుల్లో, 31,200 మందికి 23 రకాల స్వల్ప



కాలిక కోర్సుల్లో శిక్షణ అందిస్తారు. గత పదేళ్లలో రాష్ట్రంలోని ఐటీఐల్లో కేవలం 1.5 లక్షల మంది మాత్రమే శిక్షణ పొందారు. ఈ ఏటీసీలతో రానున్న పదేళ్లలో నాలుగు లక్షల మంది శిక్షణ పొందుతారు. ఐటీఐలను ఏటీసీలుగా మార్చే ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.2,324.21 కోట్లు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.307.96 కోట్లు (13.26 శాతం) కాగా టీటీఎల్ వాటా రూ.2016.25 కోట్లు (86.74). ఏటీసీలు కేవలం వివిధ కోర్సుల్లో శిక్షణకే పరిమితం కాకుండా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా పని చేస్తాయి. అలాగే ఈ ఏటీసీలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో పాటు చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు, భారీ పరిశ్రమలకు సాంకేతిక కేంద్రాలుగానూ (టెక్నాలజీ హబ్) పని చేస్తాయి. ఏటీసీల్లో వివిధ కోర్సుల్లో శిక్షణ పొందిన వారికి టీటీఎల్ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది. ఏటీసీలు భవిష్యత్తులో తమ సేవలను పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులకు అందజేస్తాయని అధికారులు తెలిపారు.

# హ్యాట్రిక్ విజయంతో మరోమారు ప్రధానిని చేశారు

➢ మొదటి పేజి తరువాయి

పీఎం–కిసాన్ పథకం కింద 17వ విడతగా రూ.20,000 కోట్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ, వికసత్ భారత్‌కు రైతులు, యువత, మహిళా శక్తి, పేదలు నాలుగు కీలక స్తంభాలని, తాను ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రైతులు, పేదలకు సంబంధించిన అంశంపైనే తొలి నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికలను ప్రధాని ప్రశంసిస్తూ, 60 ఏళ్లలో ఒక ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలో రావడం ఇదే మొదటిసారని చెప్పారు. ఎన్నికల్లో 31 కోట్ల మంది మహిళా ఓటర్లు పాల్గొన్నారు, ప్రపంచం లోనే అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్న రికార్డు ఇదని చెప్పారు. ఈ సంఖ్య దాదాపు అమెరికా జనాభాతో సమానమని అన్నారు. భారత ప్రజాజ్వామ్యం పటిష్టత యావత్ ప్రపంచాన్ని ఆకర్షిస్తోందని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగను విజయవంతం చేసిన వారణాసి ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆసాధరణ తీర్పునిచ్చారని కొనియాడారు. ప్రపంచంలోనే భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబడేందుకు వ్యవసాయ వ్యవస్థ పాత్ర చాలా కీలకమని మోదీ అన్నారు. సదుద్దేశం, పట్టుదల, రైతుల సంక్షేమానికి పాటుపడటం ద్వారా ఇది సుసాధ్యమని చెప్పారు. గ్లోబల్ మార్కెట్‌ను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, వ్యవసాయ ఎగుమతుల్లో ఎదురులేని స్థాయికి చేరుకోవాలని అన్నారు. ప్యాకేజీ ఫుడ్ గ్లోబల్ మార్కెట్‌లో ఇండియాను తిరుగులేని స్థాయికి తీసుకువెళ్లాలని, ప్రపంచంలో ప్రతి డైనింగ్ టేబుల్ వద్దకు మన భారతీయ ఫుడ్ ప్రొడక్ట్‌ను తీసుకువెళ్లాలన్నదే తన కల అని చెప్పారు. రైతులకు వ్యవసాయంలో పెట్టుబడి సాయం అందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'పీఎం–కిసాన్ సమ్మాన్‌నిధి' 17వ విడత నిధులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసిలో మంగళవారం నిర్వహించిన 'పీఎం కిసాన్ సమ్మాన్ సమ్మేళన్' కార్యక్రమంలో విడుదల చేశారు. దీంతో దాదాపు 9.26 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2వేలు చొప్పున రూ.20 వేల కోట్లు జమ కానున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో విజయం, ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారణాసిలో మోదీ పర్యటించడం ఇదే తొలిసారి. నరేంద్ర మోదీ ఈనెల 9వ తేదీన వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆ మరుసటి రోజు పీఎంవో

కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆయన.. 'పీఎం కిసాన్' 17వ వాయిదా చెల్లింపు దస్త్రంపైనే తొలి సంతకం చేశారు. కేంద్ర ప్రభుత్వం 2018 నుంచి ఈ పథకం అమలు చేస్తోంది. దీనికింద అర్హులైన రైతులకు ఏటా మూడు విడతల్లో రూ.2వేలు చొప్పున మొత్తం రూ.6 వేలు పెట్టుబడి సాయంగా ఇస్తోంది.

# స్మార్ట్ సిటీ పనుల్లో అవకతవకలు

➢ మొదటి పేజి తరువాయి

నివేదిక వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పారు. స్మార్ట్ సిటీ పనుల్లో అవినీతి చేసిన ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి హెచ్చరించారు. తమ ప్రభుత్వం తీసుకునే చర్యలతో మరొకరు తప్పు చేయాలంటేనే భయపడే పరిస్థితి వస్తుందని వివరించారు. కరీంనగర్ అభివృద్ధి తమకు ముఖ్యం అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. డెవపల్ మెంట్ విషయంలో రాజకీయాలకు తావులేదని తేల్చి చెప్పారు. కరీంనగర్ మున్సిపాలిటీ పై సమీక్షా సమావేశం జరిగింది..

జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లను నివేదిక తెప్పించుకోవాలని కోరడం జరిగింది.. ఇంజనీరింగ్ విభాగం ,సిఎం అసురెన్స్ ద్వారా 80 పనుల్లో జరిగినటువంటి పనులకు సంబంధించినవి ,ఇంకా ప్రారంభం కానీ పనులు ఒకటే పని కింద 37 కోట్ల ప్రతిపాదన చేసినటువంటి పనుల పై క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులపై ఎగ్జ్యూటివ్ ఇంజనీర్ స్థాయి నుండి అబ్జర్వ్ చేయాలని చెప్పడం జరిగింది.. స్మార్ట్ సిటీ లో భాగంగా అనేక అంశాలు ఉన్నాయి..పట్టణంలో 22 వ్లై÷ హాట్ స్పాట్ లు ఉన్నాయి అవి ప్రజలకు తెలిసేల్ చేయాలన్నారు. టెక్నాలజీ కాంపోనెంట్ కింద 98 కోట్లతో కమాండ్ కంట్రోల్ నుండి 700 సీసీ కెమెరాలు పెట్టడం ,ఆడియోసౌండ్ సిస్టం , టెలివిజన్ ప్రసంటేశన్ ,సెన్సిటివ్ ప్రాంతాల్లో అలారం లాంటి ఏర్పాటు కోసం కేటాయించడం జరిగింది.. సాంకేతికంగా భవిష్యత్ లో ప్రజలు ఉపగించుకునే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎవరైనా పేదల భూమిని ఆక్రమించి ఉంటే స్వేచ్ఛగా పిర్యాదు చేసుకోవచ్చు అని చెప్పాం.. ఇది ప్రజాస్వామిక ప్రభుత్వం అక్రమ దారులు ఎవరున్నా చర్యలు ఉంటాయి .అందులో రాజకీయ జోక్యం ఉండకుండా వాతావరణం క్రియేట్ చేశాం..దాని ఫలితాలు కూడా చూశాం..ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమించుకొని అనధికారిక అధికారిక దుర్వినియోగం ద్వారా పర్మిషన్ తీసుకుని భవనాలు నిర్మించిన వారి వివరాలు తీసుకోవాలని చెప్పాం..

రెవెన్యూ శాఖ తరుపున ఆర్డీవో గారు ప్రభుత్వ భూముల్లో భవనాలు నిర్మించిన వారి వివరాలు తీసుకోవాలని చెప్పాం..సాంకేతికపరమైన భూమి ప్రభుత్వం అని చెప్పేలా సర్టిఫికెట్ తీసుకొని తరువాత చర్యలు తీసుకోవాలి..అనుమతులు లేని భవన నిర్మాణాల పై సమగ్ర విచారణ చేయాలని ప్రభుత్వం తరుపున జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు.. ఇచ్చారు. శానిటేషన్ లో వెహికిల్ మేనేజ్మెంట్ సిస్టమ్ తదితర అంశాల పై చర్చించడం జరిగింది.. జిల్లా కలెక్టర్ వచ్చే వారం నుండి ప్రతి వారం ఒక విభాగం పై సమీక్ష జరపాలని కోరడం జరిగింది..మున్సిపల్ పనుల్లో పని చేసిన వారు ప్రాధాన్యత ప్రకారం బిల్లులు చెల్లించేలా ఫస్ట్ కం ఫస్ట్ రికార్డు ప్రకారం బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక పద్ధతి ప్రకారం బిల్లులు కేటాయింపు జరుగుతుంది.. నిరంతంగా టాస్క్ ఫోర్స్ సిస్టం ని ఏర్పాటు చేసుకొని మున్సిపల్ కి

సంబంధించి ప్రజల గ్రీవెన్స్, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ఎవరైనా మున్సిపల్ సమస్యలను పరిష్కారం చేసుకునేలా ఉండాలని మంత్రి పొన్నం సూచించారు. వడ్డీలేని రుణాలు 1700 సంఘాలకు ఆన్‌లైన్ లో ట్రాన్సఫర్ చేయబడ్డాయి.. పట్టణంలో మహిళా శక్తిని బలోపేతం చేస్తాం..భవిష్యత్ లో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని



లక్ష్యంగా పెట్టుకున్నాం. మానేరు రివర్ ఫ్రంట్ పేజ్ 1 లో 72 శాతం పనులు పూర్తయ్యాయి.. ఫేజ్ 2 పనులో డ్రైనేజీ సిస్టం ఇంక్లూడ్ చేయడం జరిగింది త్వరగా ప్రారంభించాలి..టూరిజం ప్రాజెక్ట్ ద్వారా అభివృద్ధి చేయాలి.గతంలో 100 కోట్లు నిధులు విడుదల చేశారు.. 30 కోట్లు నిధులు మాత్రమే శాంక్షన్ అయ్యాయి. 5 కోట్లు ఖర్చు అయ్యాయని నివేదిక ఇచ్చారు..

త్వరగా ఆ ప్రాజెక్ట్ పూర్తి చేసేలా ముందుకు తీసుకుపోతున్నాం..స్మార్ట్ సిటీ లో భాగంగా ఇందిరా చౌక్ లో కోటి 30 లక్షల బిల్లు ఉంటే 50 లక్షలు అదనంగా ఖర్చు చేశామన్నారు.. అధికారికంగా అనుమతులు తీసుకొని నిర్మించబడ్డ వాటిపై విజిలెన్స్ ఎంక్వరి జరుగుతుంది.. త్వరలోనే అడిషనల్ కలెక్టర్ నేతృత్వంలో విజిలెన్స్ ఎంక్వైరీ జరుగుతుంది..తప్పుల దొర్లుతున్న వద్ద చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. గతంలో పట్టణంలో పోలిసులు ,రెవెన్యూ ,మున్సిపల్ ఫ్రీ సిగ్నల్ లాగ ఉండాలని అనుకున్నాం

తరువాత సిగ్నల్ లు ఏర్పాటు చేశారు . అయినప్పటికీ 6 ప్రాంతాల్లో మాత్రమే సిగ్నల్ నడుస్తున్నాయి..కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు ఇతర కార్పొరేషన్ లలో ఓ విధాన పరమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది.. మున్సిపల్ పరిణితి ,పని విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తము. పట్టణంలో ఏ తప్పు జరిగిన పై వాళ్ల దృష్టికి తీసుకురండి..ఇంజనీరింగ్ ,టౌన్ ఎ÷–లానింగ్, శానిటేషన్ ,డ్రింకింగ్ , మహిళా సంఘాల బలోపేతం ,రెవెన్యూ లో ఆదాయం తక్కువ అవుతుంది ఖర్చు ఎక్కువ అవుతుంది.. పెద్ద పెద్ద సంస్థల నుండి వ్యవస్థల నుండి రావాల్సిన పన్నులు వసూలు చేయాలని కోరారు. చాలా కాలంగా పని చేస్తున్న వారందరిపై ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతాము..తప్పు చేసిన అధికారులపై చర్యలు తప్పవు..

విజిలెన్స్ విచారణ జరుగుతుంది.. సిఎం అస్యూరెన్స్ కింద 132కోట్లు శాంక్షన్ అయ్యాయి.. 60 కోట్ల పనులు పూర్తయ్యాయి..కొన్ని పెండింగ్ ఉన్నాయి .ప్రభుత్వాలు మారగానే పద్ధతులు మారవు..గతం కన్నా ఎక్కువ నిధులే తీసుకొస్తాం..కేబుల్ బ్రిడ్జి ఎందుకు వచ్చిందో ఎన్ని వాహనాలు ప్రయాణం చేస్తున్నాయో మీకు తెలుసు..అర్బన్ ట్రాఫిక్ విధానంపై సమీక్షా చేస్తాం..రాబోయే వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పై చర్యలు చేపడతాం..హాస్పటల్ మిద త్వరలోనే రివ్యూ ఉంది..వర్ష కాలం వస్తుండడంతో సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి..మున్సిపల్ గౌరవం పెరగడానికి ఎవరు ఎలాంటి సలహాలు అయినా ఇవ్వచ్చని మంత్రి అన్నారు. కలెక్టర్ తదితర అధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

# జగన్ పథకాలకు పేర్లు మార్పు..

➢ మొదటి పేజి తరువాయి

ఏపీలో టీడీపీ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడింది. దీంతో గత పాలనలోని సంక్షేమ పథకాలపై ఫోకస్ పెట్టింది. మాజీ సీఎం జగన్ పేరుతో ఉన్న పథకాల పేర్లను మార్చింది ప్రస్తుత ప్రభుత్వం. వైఎస్సార్ కల్యాణ మస్తు పథకానికి చంద్రన్న పెళ్లి కానుక, జగనన్న విద్యా దీవెన పథకానికి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్, జగనన్న వసతి దీవెన ఇకపై పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్, జగనన్న విదేశీ దీవెన పథకానికి అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, వైఎస్సార్ విద్యోన్నతి పథకానికి ఎన్టీఆర్ విద్యోన్నతి. జగనన్న సివిల్ సర్వీసెస్ పథకానికి ఇన్సెంటివ్ ఫర్ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ అని పేర్లు మారుస్తూ ఏపీ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

## కెసిఆర్‌పై, బిఆర్ఎస్‌పై బురదజల్లే యత్నం

మొదటి పేజి తరువాయి 17 వేల మిలియన్ యూనిట్లు తీసుకొని ఛత్తీస్‌ఘడ్‌కు రూ.7000 కోట్లు చెల్లిస్తే రూ.6000 కోట్ల దుర్వినియోగం ఎలా అవుతుంది?. ఛత్తీస్‌ఘడ్‌కు సరిపడా విద్యుత్ ఇవ్వకపోవడంతో ఎక్కువ ధరకు కొన్నారు. నష్టం జరిగిందని ఇప్పుడు అంటున్నారు. మరి ఛత్తీస్‌గడ్ ఒప్పందం లేకపోతే 17 వేల మిలియన్ యూనిట్లకు 17 వేల కోట్లు కట్టాల్సి వచ్చేదని జగదీష్ రెడ్డి తెలిపారు. ఉత్తర భారతం నుంచి కరెంట్ తీసుకోకుండా కేసీఆర్ ఫెయిల్ అయితే మళ్లీ సమైక్య రాష్ట్రంలో కలపాలన్నది వీరు కుట్ర. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే... తెలంగాణ లేకుండా చేయాలి. తెలంగాణ ముఖ్యమంత్రి, మంత్రులు, పదవుల్లో ప్రతి అక్షరంలో కేసీఆర్ పేరు ఉంది. కేసీఆర్‌కు మసి పూయాలన్న చిల్లర ప్రయత్నం చేస్తున్నారు. దమ్ముంటే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఎందుకు మీడియా సమావేశం పెట్టి చెప్పలేదు?. దొంగలుగా చీకట్లో ముసుగులు వేసుకొని ఎందుకు వ్యవహరిస్తున్నారు. రూ. 6000 కోట్ల నష్టం అన్న కథనాల్లో ప్రతి అక్షరం అబద్ధమే. అవినీతి జరిగితే రమణ్‌సింగ్, కాంగ్రెస్ సీఎంలకు ఇచ్చారా? నల్గొండ జిల్లాలో విద్యుత్ కేంద్రం ఎందుకు పెట్టారని ఎవరైనా ప్రశ్నిస్తే ఖబర్దార్. నల్గొండ జిల్లా తెలంగాణలో లేదా కోదండరాంకి నల్గొండ కనిపించడం లేదా నల్గొండ జిల్లా దద్దమ్మ నేతలు నాటి లాగే ఇప్పుడు కూడా నోరెత్తకుండా వ్యవహరిస్తున్నారు, ప్రజలు అన్నీ గమనిస్తున్నారు' అని జగదీష్ రెడ్డి మండిపడ్డారు. నాడు ఛత్తీస్‌గడ్ నుంచి రూ.3.90కి యూనిట్ విద్యుత్ కొనకముందు జజ్జర్ నుంచి రూ. 17 రూపాయలకు యూనిట్ విద్యుత్ కొనుగోలు చేసే వాళ్లం. టీజేఎస్ అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం సూటిగా సమాధానం చెప్పాలి,. కోదండరాం చిన్న పదవి కోసం ఆశ పడి దొంగలకు మద్దతు పలుకుతున్నారు. ఎమ్మెల్సీ పదవి కోసం కోదండరాం పాకులాడుతున్నారని జగదీష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## శోభాయమానంగా శ్రీ కోదండరామ స్వామి వారి కళ్యాణం

వినుకొండ జూన్ 18(నిజం చెపుతాం) శ్రీ కోదండరామ స్వామి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం రాత్రి కోదండ రామస్వామి కళ్యాణం భక్త సందోహం మధ్య వేద పండితుల మంత్రోచ్చారణతో అంగరంగ వైభవంగా జరిగింది. వినుకొండ పుర ప్రజలు సుఖశాంతులతో ఉండాలనే సంకల్పంతో వివిధ రకాల పూలతో విద్యుత్తులైట్లతో అలంకరించిన వేదికపై స్వామివారి ఉత్సవ విగ్రహాలకు 15 జంటలు పీటలపై కూర్చుని ఈ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. వైఖానస ఆగమ ఆచార్యులు నారాయణ శశాంక్, జయచందు, మోహన్ కృష్ణ యాగ్నికులుగా, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ నారాయణం రామ్మోహన్ పర్యవేక్షణలో అత్యంత శోభాయమానంగా జరిగిన కళ్యాణోత్సవంల్లో అనేకమంది పట్టణ ప్రముఖులు, మహిళలు, భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని భక్తి పారవశ్యానికి లోనయ్యారు. తదుపరి భక్తులందరికీ కళ్యాణ అక్షింతలు మరియు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీ భాగవతల రవికుమార్, శ్రీ గజవల్లి నాగ కుమార్ లు మాట్లాడుతూ రానున్న రోజుల్లో శ్రీ కోదండరామ స్వామి వారి ఆలయం ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా వెలసిల్లే విధంగా భక్తుల సహకారంతో అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలను విజయవంతం చేస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## అర్హత గల వయసు ఉన్న వారందరికీ చదువులు నేర్పించాలి... డీఈఓ మీనాక్షి దేవి

ధర్మవరం జూన్ 18 (నిజం చెపుతాం) అర్హత గల వయసు ఉన్న బాల బాలికలకు వారందరికీ కూడా చదువును తప్పక నేర్పించాలని డిఈఓ మీనాక్షి దేవి తెలిపారు. ఈ సందర్భంగా

"నేను బడికి పోతా""" కార్యక్రమంలో భాగంగా ధర్మవరం మండలంలో అందరూ హెడ్మాస్టర్ లతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ మీటింగ్ 13-6-2024వ తేదీ నుండి 12బి7 2024వ తేదీ వరకు బడికి పోతా అనే కార్యక్రమం పాఠశాల స్థాయిలో జరపాలని తెలిపారు. 6సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల బాలబాలికలందరూ పాఠశాలలో ఉండాలని తెలిపారు. మన ధర్మవరం మండలంలో డ్రాప్ చిల్డ్రన్స్ 2,223 మంది విద్యార్థులను ఇంటింటికీ సర్వే చేసి ,అందరికీ పాఠశాలలో చేర్పించాలని, అదేవిధంగా మధ్యాహ్న భోజనం ఏజెన్సీ విషయంలో ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే ఎంఈఓ లకు తెలియజేయాలని విద్యార్థులందరినీ కూడా యుడైస్ ఆన్లైన్లో పెట్టాలని తెలపడం జరిగింది అని తెలిపారు. ఇందులో మండల విద్యాశాఖ అధికారి1 రాజేశ్వరి గారు మండల విద్యాశాఖ అధికారి 2 బి గోపాల్ నాయక్ , ఎం ఆర్ సి సిబ్బంది, హెడ్మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం చేసిన భగవాన్ శ్రీ శ్రీ శ్రీ రామ దూత స్వామి భక్తులు

వినుకొండ జూన్ 18(నిజం చెపుతాం) కలియుగ ప్రత్యక్ష దైవం దత్త అవధూత విశ్వ గురువు భగవాన్ శ్రీ శ్రీ శ్రీ రామ దూత స్వామి పుట్టిన రోజు, షష్ఠి పూర్తి సందర్భంగా మంగళవారం దేశం లో అనేక ప్రాంతాల్లో స్వామి వారి భక్తులు అన్నదాన కార్యక్రమాలు వస్త్ర దానం రక్త దానం వంటి సేవా కార్య క్రమాలు చేయటం జరిగింది. అందులో భాగంగానే మంగళవారం వినుకొండలోని భగవాన్ శ్రీ శ్రీ శ్రీ రామ దూత స్వామి వారి భక్త బృందం ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ డిపో వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. స్థానిక కూరగాయల మార్కెట్ ఎదురు కిరాణా షాప్ యజమాని స్వామి వారి భక్తులు జమ్ములదిన్నె ఆంజనేయులు సామ్రాజ్యం దంపతులు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వామి వారి సేవకులు విజయేంద్ర మాట్లాడుతూ స్వామివారు మహా తపస్సు శక్తి సంపన్నులు భూమి మీద నడి యాడుతున్న కలియుగ ప్రత్యక్ష దైవం అని అన్నారు. స్వామివారు విశ్వ గురువు, నమ్మి కొలిచిన భక్తులకు కొంగు బంగారం అయీ వర్థిల్లు చున్నారని దేశంలో అనేక మంది ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు రాజకీయ నాయకులు వ్యాపార వేత్తలు స్వామి వారి ఆశీస్సులు పొంది అనేక రకాలుగా అభివృద్ధి చెందిన వారు ఎందరో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వామి వారి భక్తులు యలమంచిలి రమేష్ బాబు, ఆర్మీ చిన వెంకన్న ఆంజనేయులు. కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కళ్లలో కన్నీరు కాదు, ధైర్యం చూడాలి

### రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్

ధర్మవరం, జున్ 18 : ప్రజల కళ్ళల్లో కన్నీరు తుడిచి ధైర్యం నింపడానికి తాను వచ్చానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ధర్మవరం కు చెందిన దివ్యాంగ దంపతులు నారాయణస్వామి , లక్ష్మి లకు త్రిచక్ర వాహనం గత ప్రభుత్వంలో ఇవ్వలేదని సామాజిక మాధ్యమాల్లో వీడియో ద్వారా వారు ఆవేదన చెందారు. ఈ విషయం తెలుసుకున్న సత్య కుమార్ యాదవ్ ధర్మవరం వచ్చిన వెంటనే ఆ దంపతులను కలిసి ధైర్యం నింపారు. సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ద్వారా దివ్యాంగుడు నారాయణస్వామికి ద్విచక్ర వాహనం అందజేయడంతో పాటు, అతడి భార్య లక్ష్మికి బ్యాంకు ద్వారా రూ.50 వేలు ముద్ర రుణాన్ని మంజూరు చేయించారు. ఈ సందర్భంగా దివ్యంగా దంపతులు సత్య కుమార్ ఎదుట త్రిచక్ర వాహన మంజూరు కోసం గతంలో తాము పడ్డ కష్టాలను చెప్పుకుని కన్నీరు పెట్టుకున్నారు. తాము గత ఐదు సంవత్సరాలుగా వాహనం కావాలని ప్రజా ప్రతినిధులు అధికారుల చుట్టూ ఎన్నోసార్లు తిరిగామని అయినా తమ కష్టాలు ఎవరూ వినలేదన్నారు. సత్య కుమార్ యాదవ్ గారు తాము అడగకనే తమ సమస్యను గుర్తించి త్రిచక్ర వాహనం ఉచితంగా అందజేయడమే కాకుండా బ్యాంకు రుణం కూడా ఇప్పించడం సంతోషకరమన్నారు. ఎన్నికల్లో ధర్మవరం ప్రజలు సత్య కుమార్ యాదవ్ గారిని గెలిపించి మంచి నిర్ణయం తీసుకున్నారని, మంత్రి అయిన వెంటనే ఆయన తమ సమస్యను తీర్చారని, ఇకమీదట ధర్మవరంలో అందరి సమస్యలు తీర్చి ప్రజల కష్టాలు తీర్చుతారని వారు పేర్కొన్నారు.

# వైభవంగా శ్రీ సత్య దేవ సమేత అయ్యప్ప స్వామి 9వ బ్రహ్మోత్సవాలు

**గణపతి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దంపతులు**




చౌటుప్పల్,జూన్18 (నిజంచెపుతాం):
చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సత్యదేవ సమేత అయ్యప్ప స్వామి 9వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం గణపతి పూజ మరియు ధ్వజారోహణ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు– సంధ్య దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ శైలజ, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,రామాలయం గుడి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి,కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు,బొడిగె బాలకృష్ణ తాడూరి పరమేష్, మరియు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,ఉడుగు రమేష్, అంతటి రాము, శంకర్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన యాదయ్య సార్ కి సన్మానం



సంస్థాన్ నారాయణపురం జూన్18(నిజంచెపుతాం):
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన ప్రధానోపాధ్యాయులు బాలగోని యాదయ్య గౌడ్ పదవి కాలం ముగిసినందున ప్రైవేటు ఉపాధ్యాయులు మంగళవారం రోజున ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి ప్రధానోపాధ్యాయులుగా ఇన్ని ఏండ్ల నుండి విద్యార్థులకు బోధనలు వివిధ వాటి గురించి మాట్లాడుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అల్తాఫ్,అజహర్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సహాయం అందజేత



సంస్థాన్ నారాయణపూర్ జూన్18 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం 5 దోనలతండా కు చెందిన ముగ్గురు అనాథ పిల్లలకు నారాయణపురం తాసిల్దార్ కృష్ణ ఆధ్వర్యంలో 7500 రూపాయలు అందజేయడం జరిగింది.ఈ విరాళాలు హైదరాబాదులో నివాసం ఉండే రమణ (మన్నే నర్సింహారెడ్డి ద్వారా)5000 రూపాయలు గుడిమల్కాపూర్ వాసులు మన్నె రవీందర్ రెడ్డి ఫ్యామిలీ 2500 అందజేయడం జరిగింది.అనాథ పిల్లలను ఆదుకోవడానికి ముందుకు రావాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మన్నే నరసింహ రెడ్డి,నారాయణపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి,మన్నె రవీందర్ రెడ్డి, మన్నే సులోచన రెడ్డి,మన్నె ప్రమోద్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి..క్యాసగల్ల రమేష్



ఆలేరు జూన్ 18 (నిజం చెపుతాం)
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి క్యాసగళ్ళ రమేష్ మాదిగ మాట్లాడుతూ ప్రభుత్వ కార్పోరేట్ విద్యాసంస్థల్లో విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా రిజర్వేషన్ ప్రకారంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.గత ప్రభుత్వం కేజీ టు పీజీ విద్యను విద్యార్థులకు అందిస్తామని మాయమాటలు చెప్పి మోసం చేసిందని ఆరోపించారు.రాష్ట్రవ్యాప్తంగ గత ప్రభుత్వం 12 వేల పాఠశాలలను మూసివేసిందన్నారు.ప్రస్తుత ప్రభుత్వం విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా బడుగు బలహీన వర్గాల పిల్లలే సరైన విద్య అంధక అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారని విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి ప్రభుత్వ ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల్లో 25% సీట్లను నిరుపేద విద్యార్థులకు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇటీవల బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధాన చట్టం విద్యను నిర్వీర్యం చేసేలా ఉందని ఆరోపించారు.జూన్ 19 తేదీన హైద్రాబాద్ లోని సోమాజిగూడప్రెస్ క్లబ్ లో జరిగే ఎం.ఆర్.పీ.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న మాదిగ ఆద్వర్యంలో జరిగే రాష్ట్ర స్థాయి సమావేశానికి ఆలేరు నియోజక వర్గం నుండి,రాష్ట్ర,జిల్లా,మండల అధ్యక్షులు హాజరు కావాలని కోరారు.

# రామోజీరావుకి ఘన నివాళి




సంస్థాన్ నారాయణపురం జూన్ 18(నిజంచెపుతాం): సంస్థాన్ నారాయణపురం ఈనాడు గ్రూప్స్ సంస్థల అధినేత,పద్మభూషణ్ శ్రీ కి"శే"చెరుకూరి రామోజీ రావు సంతాప సభా ఆ సంస్థ లో పని చేసిన మాజీ ఉద్యోగుల ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణ పూర్ మండల కేంద్రం లో నిర్వహించి వారి చిత్రా పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వారి ఆత్మకి శాంతి కలగాలని 2నిమిషాలు మౌనం పాటించి శ్రదంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో టి వి999 రిపోర్టర్ కొత్త బాల రాజు గౌడ్,చిలుకూరి శ్రీనివాస్, పందుల రాజు గౌడ్,ఐతగొని సుభాష్,బద్దుల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో అకస్మిక పర్యటన చేసిన - ఎంఎల్ఏ- బి ఎల్ ఆర్ గారు..



మిర్యాలగూడ టౌన్ జూన్ 18(నిజం చెపుతాం)
ఈరోజు వేములపల్లి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలాలను, ప్రభుత్వ వసతి గృహాలలో అకస్మిక పర్యటన చేసిన మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి – బి ఎస్ ఆర్ గారు.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల వసతులను, మధ్యాహ్న భోజన సదుపాయాలు , టీచర్స్ రిజిస్టర్ పరిశీలించి నిర్లక్ష్యం ఉంటే వెంటనే వారిని తొలగిస్తామని సూచనలు చేశారు... అలాగే ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులతో మాట్లాడి అక్కడి సౌకర్యాల గురించి తెలుసుకున్నారు ... సదుపాయాలు సరిగాలేని చోట సంబంధిత అధికారులతో మాట్లాడి వారిపై చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు సరైన సదుపాయాలు కల్పిస్తూ వారికి నాణ్యమైన విద్యను అందిస్తే వారు ప్రభుత్వ పాఠశాలల పై మొగ్గ చూపుతారని అన్నారు.... అధికారులకు , ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు... మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని ప్రతీ ప్రభుత్వ పాఠశాలకు మేము అకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ గారు, కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఉప్పల లింగస్వామి ని నారాయణపురం సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి**



సంస్థాన్ నారాయణపురం మార్చి18(నిజంచెబుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం త్వరలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో నారాయణపురం సర్పంచ్ గా ఉప్పల లింగస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తా రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.నారాయణపురం గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చిన సత్వరమే స్పందించి వారిని ఆదుకునే వ్యక్తి లింగస్వామి గ్రామ అభివృద్దే ధ్యేయంగా నిరంతరం గ్రామ సేవ చేస్తున్నటువంటి వ్యక్తి లింగస్వామి ఆయనను ఊరి ప్రజలందరూ పార్టీలకు అతీతంగా ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నుకోవాలని తెలియజేశారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

**కాంగ్రెస్ పార్టీ టంగుటూరి వెంకటేశం**



సంస్థాన్ నారాయణపురం జూన్18(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ టంగుటూరి వెంకటేశం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ అభివృద్ధి అంటే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని,గత ప్రభుత్వం చేసిన తప్పులకు ఎదురు నిలబడ్డ ఒకే ఒక్క వ్యక్తి రాజగోపాల్ రెడ్డి, భువనగిరి నియోజకవర్గం నుండి చామల కిరణ్ కుమార్ రెడ్డిని ముందుండి భారీ మెజారిటీతో గెలిపించిన నాయకుడని తెలిపారు.త్వరలో ఏర్పడే మంత్రివర్గంలో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తే మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతున్న స్కూల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

- **ఆర్టీవో వో కి వినతి. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ - పగిడి జీడయ్య యాదవ్**




మిర్యాలగూడ టౌన్ జూన్ 18(నిజం చెపుతాం) మిర్యాలగూడ పట్టణంలో మరియు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఫిట్నెస్ లేని బస్సులు నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని బీసీ విద్యార్థి సంఘం, మాలమహానాడు విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఆర్టీవో వీరస్వామి గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, మాల మహానాడు విద్యార్థి విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్ లు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని మరియు నియోజకవర్గ వ్యాప్తంగా అనేక ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పాత బస్సులను కొనుగోలు చేసి వాటికి రంగులు వేసి ఫిట్నెస్ లేకున్నా ఫిట్నెస్ బస్సులుగా చూపిస్తూ బస్సులలో విద్యార్థులను స్కూల్ లోకి తీసుకువస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని ఆరోపించారు. తక్షణమే ఆర్టీవో గారు అన్ని ప్రైవేటు పాఠశాలల లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు బట్టు శ్రీకాంత్ మాదిగ, మిర్యాలగూడ మండల మైనార్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్, విద్యార్థి సంఘ నాయకులు నాగరాజు, సురేష్, గోపి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సేవలు గుర్తించినందుకు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు

**టీ.వై.జె.ఎఫ్ బలోపేతానికి పాటుపడతా**

**టి.వై.జె.ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎల్,మమత.**



మిర్యాలగూడ టౌన్ జూన్ 18 (నిజం చెపుతాం)
టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర నాయకత్వం తన సేవలను గుర్తించి రెండోసారి రాష్ట్ర కోశాధికారిగా అవకాశం కల్పించినందుకు రాష్ట్ర నాయకత్వానికి, సహకరించిన అన్ని జిల్లాల నాయకత్వాలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.రెండోసారి టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర కోశాధికారిగా నియమితులైన ఎల్,మమత మంగళవారం మాట్లాడుతూ. సోమవారం హైదరాబాదులో టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర చాంబార్ కమిటీ చైర్మన్ శ్రీ పీ.వి,ప్రభాకర్ రావు ముఖ్యఅతిథిగా టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్,డాక్టర్ తనుగుల జితేందర్ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎల్,మమత ను రెండవసారి టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ ముఖ్యఅతిథి,యూనియన్ చాంబర్ కమిటీ చైర్మన్ పి.వి ప్రభాకర్ రావు, టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్,డాక్టర్ తనుగుల జితేందర్ రావు కి ,రాష్ట్ర కార్యదర్శి షేక్ మహబూబ్ కు అన్ని జిల్లాల టీ.వై.జె.ఎఫ్ నాయకత్వాలకు ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు.తనపై ఎంతో నమ్మకంతో ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి టీ.వై.జె.ఎఫ్ యూనియన్ బలోపేతానికి నిష్కల్మషంగా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నో జర్నలిస్ట్ యూనియన్ల ఉన్నా టీ.వై.జే.ఎఫ్ యూనియన్ రాష్ట్ర నాయకత్వ ప్రణాళికలు యూనియన్ బలోపేతంలో ఎంతో చురుకుగా ఉన్నాయనీ అన్నారు.టీ.వై.జె.ఎఫ్ రాష్ట్ర,జిల్లాల నాయకత్వాలే కాకుండా యూనియన్ లోని ప్రతి సభ్యుడు టి.వై.జె.ఎఫ్ యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. టీ వై జె ఎఫ్ యూనియన్ రాష్ట్ర,జిల్లా నాయకత్వాలు యూనియన్ లోని అన్ని జిల్లాల సభ్యులందరి సలహాలు,సూచనల ప్రకారం వ్యవహరిస్తూ ముందుకు సాగుతుందని అన్నారు.టీ.వై.జె.ఎఫ్ యూనియన్ రాష్ట్ర కోశాధికారిగా రెండవసారి పదవి బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర నాయకత్వానికి మరోసారి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.పీ.వీ ప్రభాకర్ రావు స యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్,డాక్టర్ తనుగుల జితేందర్ రావు ఆదేశాల ప్రకారం నడుచుకుంటానని తెలిపారు..!!

## అన్నదానం కోసం 18 లక్షల రూపాయల విరాళం



యాదగిరిగుట్ట, జూన్ 18(నిజంచెపుతాం)
యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనం కోసం విచ్చేసే భక్తులకు అన్నదానం కోసం హైదరాబాద్ కు చెందిన అజయ శ్రీ హోమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వాహకులు నిమ్మగడ్డ రామకృష్ణారావు జ్యోతి దంపతులు మంగళవారం 18 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. శ్రీ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా గిరిప్రదక్షిణ అనంతరం ఆలయ ఈవో భాస్కరరావు ప్రధానార్చకులు నల్లంతీగల్ లక్ష్మీ నరసింహ చార్యులులకు చెక్కును అందజేయగా వారు కృతజ్ఞతలు చెప్పారు.

# గిరిప్రదక్షిణ చేయడం నా జన్మ ధన్యమైంది-విప్ బీర్ల అయిలయ్య



యాదగిరిగుట్ట,జూన్ 18(నిజంచెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి యాదగిరిగుట్టలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మంగళవారం స్వాతి నక్షత్రం సందర్భంగా సుమారు 10 వేల మందితో సామూహిక గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు.ఈ గిరిప్రదక్షిణలో తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. జై బోలో లక్ష్మీనరసింహస్వామి అంటూ,భజనలు చేస్తూ,యధా ఋషి వద్ద నమస్కరించి గిరి ప్రదక్షిణ ముందుకు సాగింది. విగ్రహం వద్ద నమస్కరించి ఈ గిరిప్రదక్షిణ కొనసాగించారు.గిరి ప్రదక్షిణ అనంతరం మెట్ల మార్గంలో కొండపైకి చేరుకుని సర్వదర్శనం క్యూలైన్లో ఆలయంలోకి వెళ్లి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు.ఆలయ అధికారులు స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందించారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత




ఉన్నదొకటి ప్రతినిధి జూన్ 18 నిజం చెపుతాం

పీహెచ్సీ రావులపల్లి పరిధి లో జూన్ 20 వ తేది జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో విజయవంతం చేయడానికి ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్లకు, ఆశా కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమం తుంగతుర్తి మండల కేంద్రంలో రిటైర్డ్ ఉద్యోగుల భవనము లో నేడు నిర్వహించారు . ఈ కార్ర్యమంని ఉద్దేశించి ఆరోగ్య విస్తరణ అధికారి సముద్రాల సురేంద ర్ , మండల విద్య అధికారి బోయిని లింగయ్య మాట్లాడుతూ 1 నుండీ 19 సంవత్సరాల లోపు పిల్లలు శారీరక మానసిక ఎదుగుదలకు ఆల్బెండజోల్ మాత్ర 400 ఎం జి ని మాత్ర విద్యార్థులకు వేయించాలని కోరారు.. ఈ కార్యక్రమం నిర్వహించడానికి ప్రదేశము పరిశుభ్రంగా ఉంచి త్రాగునీరు అందుబాటులో ఉంచాలని తెలిపారు నులిపురుగుల వలన శరీరంలో రక్తహీనత, అలసట, పిల్లల పెరుగుదల లేకపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ సైదమ్మ,జానకమ్మ ,హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న, నరసింహా చారి , విజయ్ కుమార్, భూమిక, మౌనిక, సరిత ఏఎన్ఎంలు రజిత, స్వాతి భారతి శైలజ, జయమ్మ ,రూప కమల ,నాగమణి, ఆఫ్రీన్ , మని ఉమ , లీల, రమ వివిధ గ్రామాల ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధూపహాడ్ లో శ్రీ సీతారామ దుర్గా మహేశ్వర దేవాలయం ప్రథమ వార్షికోత్సవం



పెన్ పహాడ్ ప్రతినిధి జూన్ 18 నిజం చెపుతాం:

మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో నూతనముగా శ్రీ సీతారామచంద్ర దుర్గా మహేశ్వర దేవాలయం నిర్మాణం జరిగి మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంలో వేద పండితులు ఇరు వంటి హరిప్రసాద్ వేద మంత్రముల సే ప్రథమ వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా దేవాలయ నిర్మాణ కర్త సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో దేవతామూర్తులకు పంచామృత అభిషేకాలు, యజ్ఞం హెూమగుండం, శ్రీ సీతారామ కళ్యాణం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం, అంగరంగ వైభవంగా జరిపినారు కార్యక్రమం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం చేసినారు కార్యక్రమంలో భక్తమండలి , భజనపరులు, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# గ్రామీణ వికాస్ బ్యాంక్ మిత్ర కేంద్రాలను సందర్శించిన నాబార్డు డిడియం



పెన్ పహాడ్ ప్రతినిధి జూన్18 నిజం చెపుతాం:

మండల పరిధిలో పెన్ పహాడ్, మాచారం , గ్రామాలలో నాబార్డ్ డిస్టిక్ డెవలప్మెంట్ మేనేజర్ యన్ సత్యనారాయణ, గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ కె.జగదీష్ , ఆధ్వర్యంలో గ్రామీణ వికాస బ్యాంక్ మిత్ర కేంద్రాలను సందర్శించి పరిశీలించారు . ఈ సందర్భంగా డిడిఎం సత్యనారాయణ మాట్లాడుతూ ఇన్సూరెన్స్ పాలసీలు 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు 50 సంవత్సరాల లోపు వయసు గల ప్రతి పురుషుడు, ,స్త్రీ ,కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న

పి ఎం జె జె బి వై ,436/- , పి ఎం ఎస్ బి వై 20/-రూపాయల ,జీవిత బీమా లను గ్రామీణ వికాస్ బ్యాంక్ మిత్ర కేంద్రంలో గాని గ్రామీణ వికాస్ బ్యాంకు లో గాని చేయించుకొని ఉండాలని జీవిత బీమా లపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ సత్యనారాయణ (నాబార్డ్), డి ఎలీషా జి టి ఐ డి ఎస్ ఏరియా మేనేజర్, ఎలిషా, బ్యాంకు మిత్రాలు ఒగ్గు సుధా, నకేరకంటి రజిత, బ్యాంకు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటలో మెలకువల పై అవగాహన



పెన్ పహాడ్ ప్రతినిధి జూన్ 18 నిజం చెపుతాం:

మండల కేంద్రం లోని రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్(18-06-2024) కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా వానాకాలంలో వరి పంటలో మెలకువలు గురించి డాక్టర్ ఎల్ కృష్ణ ప్రధాన శాస్త్రవేత్త (వరి) వివరించడం జరిగింది అదేవిధంగా డాక్టర్ నగేష్ కుమార్ ప్రధాన శాస్త్రవేత్త మొక్కజొన్న పంటలో మెలకువలు గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా ఆర్గానిక్ వరి వ్యవసాయంలో ఐ సి ఏ ఆర్ అవార్డు గ్రహీత రైతు శ్రీమతి లావణ్య నాగర్ కర్నూల్ జిల్లా నుంచి వారి యొక్క అనుభవాలను తెలియజేయడం జరిగింది తర్వాత సంగారెడ్డి జిల్లా జి జనార్ధన్ అనే రైతు వరి సాగులో వారి యొక్క అనుభవాల గురించి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులు శాస్త్రవేత్తల యొక్క సూచనలు సలహాలు పాటించి అధిక దిగుబడి పొందాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి గారు పాల్గొన్నారు మరియు మండల వ్యవసాయ అధికారి బి.కృష్ణ సందీప్, క్లస్టర్ ఏ ఈ ఓ డి.సంధ్య సూర్యపేట డివిజన్ వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు రైతులు ఎర్రంశెట్టి మురళి, ధరావత్ నగేష్ , రంగినేని శంకరయ్య, రమేష్ , భూక్య లాలు పాల్గొనడం జరిగింది

# సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**రాష్ట్ర సిపిఎం కార్యదర్శి మల్లు లక్ష్మి**



పెన్ పహాడ్ జూన్ 18 నిజం చెబుతాం:

జూన్ 19,20 తేదీలలో జరిగే సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పెనపహాడ్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి గారు ఈ కార్యక్రమం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు చెరుకు ఏకలక్ష్మి మండల కార్యదర్శి రణపంగ కృష్ణ జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వీరబోయిన రవి మండల కమిటీ సభ్యులు గుంజ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# ఆత్మకూరు ఎస్ మండల నవాబ్ తాసిల్దారుగా జి .హరిచంద్ర ప్రసాద్



ఆత్మకూర్ ఎస్ జూన్ 18 (నిజం చెబుతాం): ఆత్మకూరు ఎస్ మండల నవాబు తాసిల్దారుగా జి. హరిచంద్ర ప్రసాద్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. హరిచంద్ర ప్రసాద్ సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనిచేసే బదిలీపై ఆత్మకూర్ ఎస్ మండలం వచ్చారు.

# సోషలిజమే అంతిమ పరిష్కారం

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు**




మోతె జూన్ 18 ( నిజం చెపుతాం )

సమ సమాజ స్థాపన కమ్యూనిస్టుల లక్ష్యం అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బుర్క చర్ల గ్రామంలో నిర్వహించిన సిపిఎం పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో దోపిడి , పీడన , వివక్షత , అణచివేత ఉన్నంతకాలం కమ్యూనిజం అజెయం గా నిలుస్తుంది అన్నారు. దేశ భవిష్యత్తును మార్చేది సోషలిజమేనని అదే అంతిమ పరిష్కారం అన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గర్జించేది కమ్యూనిస్టులేనని అన్నారు. ఇటీవలజరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి మూడోసారి అధికారంలోకి వచ్చిందన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ టిఆర్ఎస్ ను ఓడించిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిఐదు నెలలు నడుస్తున్న ఇచ్చిన ఆరు హామీలలో కేవలం రెండు హామీలు మాత్రమే అమలు చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ తక్షణమే ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు పేరెల్లి ఈదయ్య శిక్షణ తరగతుల ప్రారంభ సూచికంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. సిపిఎం మండల కార్యదర్శి మలుకూరి గోపాల్ రెడ్డి ప్రిన్సిపల్ గా వ్యవహరించిన ఈ శిక్షణ తరగతుల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను , కక్కిరేణి సత్యనారాయణ , కిన్నెర పోతయ్య , కొండా రాములు , నాగం మల్లయ్య , బూడిద లింగయ్య , జంపాల స్వరాజ్యం , ఎర్రబోయిన మాల్సుర్ , వెలుగు మధు చేగువేరా, కొండ భాస్కర్ ,దోసపాటి శ్రీను , పళ్ళ మరియమ్మ , వాడగల సామ్రాజ్యం , జెర్రిపోతుల లక్ష్మమ్మ , రామచంద్రు , జాన్ వెస్లీ , బోడపట్ల హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.


# లచ్చిమల్ల వెంకన్న ను పరామర్శించిన మాజీ ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు



పెన్ పహాడ్ జూన్ 18 నిజం చెపుతాం:

ఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించిన చీదేళ్ళ గ్రామానికి చెందిన టి యు టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు లచ్చిమల్ల వెంకన్న తండి సైదులు చిత్ర పటానికి నివాళి అర్పించారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర ఆఫధ్యక్షులు బోల్ల కరుణాకర్, రాష్ట్ర నాయకులు పల్చ వెంకటేష్ నేత,బీసీ సంఘం రాష్ట్ర నాయకులు బొర్ర అరుణకుమార్, జనార్దన్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తమ్మర గ్రామం లో షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధం



కోదాడ,జూన్18(నిజం చెపుతాం)

కోదాడ మున్సిపాలిటీ పరిధిలోగల తమ్మర గ్రామంలో మొగిలి వెంకన్న పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమయింది.షార్ట్ సర్క్యూట్ జరిగే సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. సమాచారం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది సకాలంలో చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు పూర్తిగా ఇల్లు దగ్ధం అవడంతో కూతురు పెళ్లి కోసం చేయించిన నగలు నాలుగు లక్షల క్యాష్ కాలి బూడిద అయ్యాయి. బాధితులు మాట్లాడుతూ తమ కూతురికి ఇవ్వవలసిన డబ్బులను మాకు ఉన్న గొర్రెలను అమ్మగా వచ్చిన నాలుగు లక్షల రూపాయలు బీరువాలోనే దాచినాము ఆ డబ్బు మరియు బంగారము ఎల్ఐసి బాండ్లు ఇంటి పట్టా కాగితాలు అన్ని పూర్తిగా కాలిపోయి కట్టుబట్టలతోటి మిగిలామని తమ ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం స్పందించి మమ్మల్ని ఆదుకోవాలని ప్రాధేయపడ్డారు వార్డ్ కౌన్సిలర్ సామినేని నరేష్, కోదాటి కృష్ణయ్య, కనగాల శ్రీధర్, డాక్టర్ కొల్లి గిరి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## వానలు కురవాలని వానదేవుడికి పూజలు




ఆత్మకూర్ ఎస్ జూన్ 18 (నిజం చెబుతాం):

వానలు కురవాలి పంటలు పండాలనీ విత్తిన విత్తనం వాడి పోతుందంటూ మహిళ లు వానదేవునికి మంగళ వారం పూజలు చేశారు. మండల పరిధిలోని పాతర్ల పహాడ్ గ్రామం లో గత మూడు రోజులుగా రైతులు మహిళలు పాటలు పాడుతూ చుట్టూ తిరుగుతూ చప్పట్ల తో ఆటలు ఆడారు. కాలిబిందెలో నీళ్ళు పోసి పసుపు కుంకుమ లు వేసి పూజలు చేశారు. ఇకనైనా కురువాలి వాణదేవుడా...కప్పతల్లి నీళ్ళు పోసి కడవ నిండా వాన కురిసే వానదేవుడా.. అంటూ పాటల తో చుట్టూ తిరుగుతూ ఆటలాడారు.

## జిల్లాకు చెందిన 98 వేల 550 మంది రైతుల ఖాతాలో జమ కానున్న రూ.19.71 కోట్లు

జిల్లా కలెక్టరు మాధవీలత



రాజమహేంద్రవరం: జూన్ 18 (నిజం చెపుతాం న్యూస్) ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరిగే 'కిసాన్ సమ్మేళన్'లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా 9.3 కోట్ల మంది రైతుల పి.యమ్.కిసాన్ పథకం యొక్క 17వ విడతను విడుదల చేయనున్నారని జిల్లా కలెక్టర్ డా కే.మాధవీలత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా 98,550 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున రూ. 19.కోట్ల .71 లక్షలు జమ కానున్నట్లు తెలియ చేసారు. రైతుల్లో ఈ పథకం గురించి అవగాహన కల్పించేందుకు, జిల్లాలోని అన్ని ప్యాక్స్ లలో సాయంత్రం 4:00 నుండి 7:00 గంటల వరకు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రత్యక్ష ప్రసారానికి హాజరు కావడానికి సమీప ప్రాంతాల నుండి గణనీయమైన సంఖ్యలో రైతులు పాల్గొనడం కోసం ప్రత్యేకంగా చర్యలు చేపట్టామని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్..మాధవ రావు తెలియ చేసారు. ఈవెంట్ యొక్క ప్రత్యక్ష ప్రసార వెబ్ టెలికాస్ట్ సా.4.00 నుండి సా .7.00 వరకు ప్రత్యేకంగా జిల్లాలోని 107 ప్యాక్ సొసైటీ లలో ఏర్పాట్లు చెయ్యనున్నట్లు తెలిపారు.

## అన్నా కేంటీన్ల ప్రారంభించేందుకు చర్యలు చేపట్టండి ..కలెక్టర్ మాధవీలత



తూర్పుగోదావరి జిల్లా: జూన్ 18( నిజం చెపుతాం న్యూస్)

అన్నా క్యాంటిన్ల పునర్ వ్యవస్థీకరణ కోసం పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలనిథ జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత సూచనలు చేశారు.

మంగళవారం ఉదయం కలెక్టరు కార్యాలయ ఛాంబర్ నుంచి మునిసిపల్ కమిషనర్ లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత సమీక్ష నిర్వహిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మునిసిపల్ కార్పొరేషన్, పురపాలక సంఘాల ఆధ్వర్యంలో గతంలో నిర్వహించిన అన్నా క్యాంటిన్లని తిరిగి పునర్ వ్యవస్థీకరణ కోసం అవసరమైన చర్యలు, మౌలిక వసతులు కల్పించడంలో ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందన్నారు. ఆమేరకు క్షేత్ర స్థాయిలో ఆయా అన్నా క్యాంటీన్ల యదార్థ స్థితి, అందుకు అనుగుణంగా చేపట్టవలసిన పనులపై నివేదిక రాష్ట్ర మునిసిపల్ పరిపాలన శాఖ అందజేయ్యాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ లు వివరాలు తెలియ చేస్తూ, రాజమహేంద్రవరం లో 3 , నిడదవోలు, కొవ్వూరు లలో ఒక్కొక్కటి చొప్పున అన్నా క్యాంటీన్లు గతంలో నిర్వహించినట్లు తెలిపారు. ఆయా అన్నా క్యాంటీన్లు పునర్ వ్యవస్థీకరణ కోసం అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు.ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో ఆర్ ఎమ్ సి మునిసిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్, కొవ్వూరు - కె.డానియల్ జోసఫ్, నిడదవోలు - టి రామ్ గోపాల్ రెడ్డి లు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలి.:-ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి,



ఆదోని జూన్ 18 (నిజంచెబుతాం)ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారధి పేర్కొన్నారు. గురువారం ఆదోని పట్టణం ఆర్ఆర్ లేబర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,బ్యాగ్, షూస్, యూనిఫామ్, అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ... ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. విద్యార్థి దశలోనే భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసుకుని ఉన్నత చదువులు చదువుకొని లక్ష్యాన్ని సాధించాలని కోరారు.ఌఅనంతరం పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు షీల్డ్ బహుమతులు అందజేశారు.ఌఈ కార్యక్రమంలో ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు రమేశ్ నాయుడు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అధిక ఫీజుల వసూళ్లపై విద్యాశాఖామంత్రికి ఫిర్యాదు చేస్తాం



వినుకొండలో ప్రేవేటు స్కూల్స్ అధిక ఫీజుల దందా ఆపాలి

సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకుల డిమాండ్

వినుకొండ రూరల్ జూన్ 18 (నిజం చెపుతాం) వినుకొండ పట్టణంలో ప్రైవేట్ స్కూల్స్ లో విపరీతంగా అధిక ఫీజులు వసూలు చేసి తల్లిదండ్రులని మానసిక వేదనకు గురి చేస్తున్నారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు తెలిపారు. మంగళవారం సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆఫీసులో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ లిబ్రేషన్ వినుకొండ పట్టణ నాయకులు ఎస్ కె ఫిరోజ్, పల్లపాటి భాస్కర్, సంఘం దుర్గాప్రసాద్, కామా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వినుకొండ పట్టణంలో గత సంవత్సరం లాగానే అన్ని ప్రైవేట్ స్కూల్స్ లో విపరీతంగా ఫీజులు వసూలు చేసి తల్లిదండ్రులని మానసిక వేదనకు గురి చేస్తున్నారని ప్రభుత్వ నియమ నిబంధనలు గాలికి వదిలేసి ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం దందా నడిపిస్తుందని తక్షణమే ఈ అధిక ఫీజులని నియంత్రణ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఫీజులు తీసుకోవాలని కోరారు. స్కూలు బుక్స్, బ్యాగులు యూనిఫామ్స్ వారి దగ్గరే కొనాలని స్కూల్ యజమాన్యం పిల్లల తల్లిదండ్రులపై ఒత్తిడి చేయడం పై తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. స్కూలు పిల్లలను తీసుకెళ్లే బస్సులు ఫిట్నెస్ లేకుండా నిబంధన ప్రకారం సీట్లు ఉన్నవరకు పిల్లలను కూర్చోబెట్టకుండా వారి ఇష్టానుసారంగా పిల్లల్ని గొర్రెల మండిలో తోలినట్లు ఎక్కించి బస్సులు నడపడం చాలా దుర్మార్గమైన చర్యని ఇప్పటికైనా వినుకొండలో ఉన్నటువంటి ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యం తక్షణమే స్కూల్ బస్సుల ఫిట్నెస్ చేపించి, అధిక ఫీజుల వసూళ్లు దందా పూర్తిగా ఆపాలన్నారు. అన్ని రకాల మెటీరియల్ మా దగ్గర కొనాలని డిమాండ్ ను ఉపసంహరించుకోకపోతే ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ప్రైవేట్ స్కూల్ యజమాన్యం వారి ఇష్టం వచ్చినట్టుగా దోచుకుంటుంటే ప్రభుత్వ అధికారులు ఏమీ పట్టనట్టుగా కూర్చోవడం దుర్మార్గమన్నారు. ఈ విషయంపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని కలిసి ఫిర్యాదు ఇస్తామని అప్పటికీ చర్య తీసుకోకపోతే ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, పేరెంట్స్ కమిటీ ప్రజా సంఘాల తరఫున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఇప్పటికైనా పిల్లల తల్లిదండ్రులు వాస్తవాలను గ్రహించి ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. త్వరలో పేరెంట్స్ కమిటీ సమావేశం ఏర్పాటు చేస్తామని తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని తెలియపరిచారు.


## ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా న్యాయ వాదులకు 40 గంటల మధ్యవర్తిత్వ శిక్షణ

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత**



రాజమహేంద్రవరం: జూన్ 18 (నిజం చెపుతాం న్యూస్) మధ్యవర్తిత్వం మరియు రాజీ మార్గం కమిటీ (యమ్.సి.పి.సి.) మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, తూర్పుగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, రాజమహేంద్రవరం నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత వారి ఆధ్వర్యంలో ది.18.06.2024 నుంచి 22.6.2024 వరకు ఐదు రోజుల పాటు నిర్వహించే మధ్యవర్తిత్వ శిక్షణ కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ద్వారా సమయం వృధాకాదని, త్వరగా ప్రయోజనం చేకూరుతుందని, ఖర్చులు ఉండవని, కేసులను సామరస్యంగా పరిష్కరించు కోవచ్చని అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో, తూర్పుగోదావరి ప్రాంతానికి చెందిన న్యాయవాదులకు మధ్యవర్తిత్వ నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి పొటెన్షియల్ ట్రైనర్లు గీతాదేవి, బెంగుళూరు నుండి బి శ్రీకుమార్, చెన్నైకి చెందిన సీనియర్ ట్రైనర్ ఆర్. విజయ కమల ఆధ్వర్యంలో 40 గంటల మధ్యవర్తిత్వ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలియ చేశారు.శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ ఏ.గాయత్రీ దేవి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.ప్రకాష్ బాబు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి న్యాయ వాదులు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ మహిళకు అంత్యక్రియలు చేసిన శ్రీకృష్ణ చైతన్య భక్త భజన మండలి..



ధర్మవరం జూన్ 18 (నిజం చెపుతాం) పట్టణంలోని ఎర్రగుంటలో వాటర్ ప్లాంట్ పక్కన గుర్తు తెలియని ఓ వృద్ధ మహిళ మృతి చెందింది. అక్కడ ఉన్న స్థానికులు వన్ టౌన్ ఏఎస్ఐ కేతన్నకు సమాచారాన్ని అందించారు. దీంతో కేతన్న సీఐ సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు అక్కడకు చేరుకొని మహిళ మృతి చెందిన విషయాన్ని వారు ధ్రువీకరించుకొని, స్వచ్ఛంద సేవా సంస్థ అయిన శ్రీకృష్ణ చైతన్య భక్త భజన మండలి వారికి ఫోన్ ద్వారా సమాచారా అందించారు. కమిటీ వారు హుటాహుటిన వైకుంఠ రథాన్ని పంపించి, మృతదేహానికి అంత్యక్రియలను వారు నిర్వహించారు. ఈ సందర్భంగా వన్ టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం, ఏఎస్ఐ కేతన్న భక్త భజన మండలి వారికి కృతజ్ఞతలను తెలియజేశారు.

## బడి ఈడు పిల్లలు తప్పక చదవాలి

**నేను బడికి పోతా కార్యక్రమంలో యంఈఓలు**




బత్తలపల్లి జూన్ 18 (నిజం చెపుతాం) బడి ఈడు వయస్సు కలిగిన పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాల లోనే తప్పకుండా చదవాలని మండల విద్యాశాఖ అధికారులు ఎస్.చాముండేశ్వరీ, బి.సుధాకర్ నాయక్ లు అన్నారు. నేను బడికి పోతా కార్యక్రమం వారోత్సవాలలో భాగంగా మంగళవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. అనంతరం స్థానిక విద్యార్థులతో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యం ఈ ఓ లు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో నమోదు కావాలని ప్రభుత్వం నేను బడికి పోతా అను కార్యక్రమం జరుపుతోందన్నారు.ఇందుకు మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడిఓ, సిడిపిఓ, పోలీసు, కార్మిక తదితర శాఖల అధికారుల బృందం ఏర్పాటు చేశామన్నారు. అలాగే మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆయా గ్రామ సచివాలయ విద్యా కార్యదర్శి, సీఆర్ యంటి, ఐఈఆర్టీ ,పిటి ఐలు, అంగన్వాడీలతో కూడా బృందాలు వేసి బడిబయటి పిల్లలను గుర్తింపుకు ప్రత్యేక సర్వే చేపట్టినట్లు తెలిపారు.

అదేవిధంగా పలు కాలనీలలో పలువురు తల్లిదండ్రులను కలసి ప్రభుత్వ బడులలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, ఉపాధ్యాయ బృందంతోపాటు సీఆర్ ఎంటి లు సునీత, వెంకట రమణ,సౌజన్య, యం ఈ ఓ కార్యాలయ సిబ్బంది మంజుల,చంద్రయ్య,బాలాజీ,సూర్యనారాయణ, అంగన్వాడీ కార్యకర్తలు జయసుధ,కృష్ణ వేణి,సున్నిబేగం లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వినుకొండలో రెండో అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు ఎమ్మెల్యే చొరవ చూపాలి



వినుకొండలో అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న అధికారులు

వినుకొండ టౌన్ జూన్ 18 (నిజం చెపుతాం) అన్నా క్యాంటీన్ లు ప్రారంభించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని వినుకొండ మున్సిపల్ కమిషనర్ కు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అన్నా క్యాంటిన్ల పునర్ వ్యవస్థీకరణ కోసం పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని పల్నాడు జిల్లా కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా అధికారులకు సూచనలు చేశారు. మంగళవారం ఉదయం కలెక్టరు కార్యాలయ ఛాంబర్ నుంచి మునిసిపల్ కమిషనర్ లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కమిషనర్ లతో సమీక్ష నిర్వహిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పురపాలక సంఘాల ఆధ్వర్యంలో గతంలో నిర్వహించిన అన్నా క్యాంటిన్లని తిరిగి పునర్ వ్యవస్థీకరణ కోసం అవసరమైన చర్యలు, మౌలిక వసతులు కల్పించడంలో ప్రత్యేక దృష్టి సారించాల్సిఉందన్నారు. ఆమేరకు క్షేత్ర స్థాయిలో ఆయా అన్నా క్యాంటీన్ల యదార్థ స్థితి, అందుకు అనుగుణంగా చేపట్టవలసిన పనులపై నివేదిక రాష్ట్ర మునిసిపల్ పరిపాలన శాఖకు అందజేయ్యాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వినుకొండ మునిసిపల్ కమిషనర్ వివరాలు తెలియ చేస్తూ కొత్తపేట ఆర్.టి.సి బస్టాండ్ సమీపంలో ఒకటి మాత్రమే అన్నా క్యాంటీన్ గతంలో నిర్వహించినట్లు తెలిపారు. అన్నా క్యాంటీన్లు పునర్ వ్యవస్థీకరణ కోసం అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేస్తునట్లు తెలిపారు. ఈ జూమ్ కాన్ఫరెన్సలో వినుకొండ మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణ వేణి పాల్గొన్నారు. వినుకొండ 50 వేలు పై చిలుకు కలిగిన పట్టణం ఈ వినుకొండ నియోజకవర్గంలో 2 లక్షల 40 వేలు పై చిలుకు జనాభా కలిగి ఉంటుంది. నియోజకవర్గ కేంద్రమైన వినుకొండకు ఈపూరు, బొల్లాపల్లి, నూజెండ్ల, శావల్యాపురం, వినుకొండ రూరల్ నుండి నిత్యం వివిధ పనుల నిమిత్తం వినుకొండ పట్టణానికి పేద ప్రజలు వస్తూ ఉంటారు. వినుకొండ పట్టణంలో కనీసం రెండు అన్నా క్యాంటీన్ లకు వినుకొండ మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేసేందుకు స్థానిక శాసనసభ్యులు జీవి ఆంజనేయులు చొరవ చూపి చర్యలు చేపట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా కలదు.

## రాష్ట్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమం మరియు వైద్య, విద్యా శాఖ మంత్రి కి అడుగడుగునా నీరాజనం



ధర్మవరం జూన్ 18 (నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మంగళవారం మొదటిసారిగా శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం కి మంత్రి సత్య కుమార్ విచ్చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వర్యులకు బత్తలపల్లి మండలము ఎర్రయ పల్లి దగ్గర నుంచి ప్రజలు అశేష సంఖ్యలో జిల్లా వ్యాప్తంగా హాజరై, రోడ్డు ఇరువైపులా బారులు తీరి మంత్రికి ఘన స్వాగతం పలికారు. క్రేన్ ద్వారా భారీ గజమాలల తో ప్రజలు స్వాగతించారు. ఇసుక వేస్తే రాలనంత జనం హాజరై డప్పు వాయిద్యాలు, బాణాసంచాలు కాల్చి సంబరాలు అంబరాన్ని దాటాయి. బత్తలపల్లి, గొట్లూరు, ధర్మవరం ప్రధాన కూడళ్ళ మీదుగా పట్టణంలో భారీ ర్యాలీ ద్వారా మంత్రివర్యులు చేరుకున్నారు. తొలుత నేతన్న విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కళాజ్యోతి సర్కిల్ వద్దనున్న దుర్గమ్మ గుడిలో ప్రత్యేక పూజలు గావించి, దైవ ఆశీస్సులు పొందారు.అలాగే ఇదే మార్గంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా రోడ్డుకిరువైపులా ప్రజలు బారులుగా నిలబడి బొకేలు, పూలమాలతో మంత్రికి స్వాగతం పలుకగా ప్రతి ఒక్కరినీ మంత్రి చిరునవ్వుతో ప్రతి నమస్కారం చేస్తూ పేరుపేరునా పలకరిస్తూ ప్రజలకు అభివాదం చేశారు. కీలుగుర్రాలు విచిత్ర వేషధారణ చెక్కభజన కోలాటం లతో ధర్మవరం పట్టణం దద్దరిల్లింది. సత్య కుమార్ యాదవ్కు ఇంత ఆదరణ పట్ల వారు కూడా ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ ప్రతినిధి పరిటాల శ్రీరామ్, పరిటాల సునీత, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, బిజెపి, జిల్లా అధ్యక్షులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.డి యం హెచ్ ఓ డా. మంజు వాణి , డిసిహెచ్ఎస్ లు డా. తిప్పేంద్ర నాయక్, డా . రవి కుమార్ , సూపరింటెండెంట్ డా . మాధవి హెల్త్ ఆఫీసర్ వీరమ్మ, పలువురు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు,ఐ ఎం ఎ ప్రతినిధులు తది తరులు పాల్గొన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెట్టరాదు

**- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూన్ 18 (నిజం చెపుతాం) నారాయణపేట జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ సోమవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్ బుక్, ట్విట్టర్ ఇన్స్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. జిల్లాలో ఈ తరహా కార్యకలాపాలకు పాల్పడే వారిని అనుక్షణం పోలీసులు గమనిస్తూ ఉండాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింద నీ కావున ఈ తరహా నేరలకు పాల్పడే వారిని వెంటనే పట్టుకొని అట్టి వారిపై కేసులు నమోదు చేయాలని పోలీసులకు సూచించారు. పోలీసులు నిరంతరం 24/7 పరిశీలిస్తుంటారని తెలిపారు. సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు.

## చెట్లను పెంచడం సామాజిక బాధ్యత

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,జూన్ 18,( నిజం న్యూస్)చెట్లను పెంచడం సామాజిక బాధ్యత అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళ వారం కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో మన బడి కార్యాలయంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సృష్టిలో సమస్త జీవరాసులు ఒకదానిపై మరొకటి ఆధారపడి పర్యావరణాన్ని కలుషితం చేయడాన్ని ఆపివేద్దాం. మన అందరికీ ఇల్లు లాంటి భూమాతను చాలా ఆరోగ్యకరంగా, ఆకు పచ్చగా ఉంచేందుకు కృషి చేద్దాం అని రానున్న రోజుల్లో పర్యావరణ మార్పులు, కాలుష్య భూతమే ప్రపంచ మానవాళికి పెను సవాలుగా మారబోతుంది అని ఆ ప్రమాదాన్ని గుర్తించి ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత మనందరి పైనా ఉంది. పచ్చదనాన్ని కాపాడటంతో పాటు ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించడం కూడా అంతే ముఖ్యం అని ఆరోగ్యకరమైన వాతావరణంలో మనం నివసించటంతో పాటు రానున్న తరాలకు ఈ భూమిని, పర్యావరణ సమతుల్యతను అంతే ఆరోగ్యంగా అందించడం మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాపు రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 18, (నిజం చెబుతాం):-గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని లేదంటే ఆందోళన చేపడుతామని ఐ.ఎఫ్.టి.యూ జిల్లా కార్యదర్శి రమేష్ పేర్కొన్నారు. ఏడు నెలలుగా పెండింగ్ వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పంచాయతీల్లో చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న కార్మికులకు వేతనాలు ఇవ్వకపోవడంతో అన్నామో రామచంద్ర అనాల్సిన దుస్థితి నెలకొందన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే





నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి జూన్ 18 (నిజం చెపుతాం )నిజాంపేట్ మండలం ర్యలమడుగు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్ల వెంకన్న గారి భార్య గారికి ఇటీవల రోడ్ ప్రమాదం జరిగిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ధైర్యాన్ని ఇచ్చిన లినారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల జడ్పీటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా సీతయ్య ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ 5వ వార్షికోత్సవం, పంజాల శ్రావణ్ గౌడ్






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 18,(నిజం న్యూస్) సీతయ్య ఫౌండేషన్ ఎకరా నర భూమి నాలుగు 44 లక్షలు వారి సొంత వ్యయంతో దివ్యాంగులకు చిన్నారులకు దాదాపు 37 మంది వృద్ధులకు ఆశ్రమం ఏర్పాటు చేశారన్న విషయము తెలిసిందే 5వ వార్షికోత్సవ సందర్భంగా 67 మంది ట్రైబల్ పిల్లలను దత్తత తీసుకొని ఆశ్రమం కల్పించి, వాళ్లకి వివిధ పాఠశాలల్లో వాళ్లని చేర్పించి విద్యాబుద్ధులు అనేవి నేర్పిస్తున్నామని 5వ వార్షికోత్సవంలో తెలిపారు. ఈ సందర్భంగా ట్రైబల్ పిల్లల కోసం నిర్మించినటు వంటి బిల్డింగులను ప్రముఖ సినీ రాజకీయ సెలబ్రిటీలతో ఓపెన్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులుగా బ్లడ్ మోటివేటర్ మనోజ్ కుమార్ వ్యవహరించడం జరిగింది. కార్యక్రమంలో మిస్ గ్లోబల్ వరల్డ్ 2024 విన్నర్ అను శ్రీ రెడ్డి ,బిజెపి ఓబీసీ మోర్చా గీత సెల్ రాష్ట్ర కన్వీనర్ పంజాల శ్రావణ్ కుమార్ గౌడ్ , బిజెపి లీడర్ అరుంధతి ట్రస్ట్ చైర్మన్ నితిన్ బాలు, జానపద కళాకారుడు పల్సర్ బైక్ రమణ,శ్రీదేవి డ్రామా కంపెనీలో ఎన్నో షోస్ చేస్తున్నటువంటి కొరియోగ్రాఫర్ బాలు, నేషనల్ డాన్సర్ ధనుశ్రీ, స్టేట్ డాన్సర్ నితిన్ నాయక్ వివిధ సేవా సంస్థ సభ్యులు, హెల్పింగ్ హాండ్స్ ఖాళీ, పవనపుత్ర సేవా సంస్థ ఫాల్గుణ రావు, సుదూర ప్రాంతాల నుంచి వచ్చినటువంటి ప్రజలు సీతయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు గుళ్ళ రమేష్ ,మోహన్ లు మాట్లాడుతూ ఎంతోమంది దాతలు ఈ బృహత్కర కార్యక్రమానికి సహాయం అందించారు వారందరికీ నమస్సుమాంజలు తెలిపారు వారితోపాటు సీతయ్య ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సేవ సంస్థల సభ్యులకు మెమొంటో శాల్వ తో సత్కరించారు.

## అందని ద్రాక్షలా మారుతున్న వైద్యం

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు**




భద్రాచలం జూన్ 18 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 200 పడకల ఆసుపత్రిగా భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి చెందినా కావలసిన వైద్యులు అందుబాటులో లేకపోవడం, వైద్య పరికరాలు అందుబాటులో లేకపోవడం, సరిపడా స్టాఫ్ లేకపోవడంతో పేదలకు వైద్యం అందని ద్రాక్ష పండులా ఉన్నదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం నాదెళ్ల లీలావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ వర్షాకాలం ప్రారంభమైనందున విష జ్వరాలు, అంటు వ్యాధులు,ప్రబలే అవకాశం ఉందని అందువల్ల ముందస్తుగా వైద్య సదుపాయాలు మెరుగుపరచాలని ఆయన అన్నారు. నాలుగు రాష్ట్రాలకు కేంద్రంగా ఉన్న భద్రాచలంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో సరిపడా వైద్యులు లేక వైద్య పరికరాలు లేక నర్సింగ్ స్టాఫ్ లేకపోవడంతో పేదలకు సక్రమంగా వైద్యం అందడం లేదని ఆయన అన్నారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సమస్యలు పరిష్కరించడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అయినా భద్రాచలం హాస్పిటల్ అభివృద్ధిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. భద్రాచలం పట్టణంలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ గృహాలను అర్హులైన పేదలకు పంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శివర్గ సభ్యులు పి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి ,ఎన్ నాగరాజు, జీవనజ్యోతి, జి లక్ష్మీకాంత్, ఎస్ భూపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీని అరికట్టాలి

**- ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఐద్వా ఆధ్వర్యంలో ప్రైవేటు విద్యాసంస్థల సర్వే**



భద్రాచలం జూన్ 18 (నిజం చెబుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యను పారంగా మారుస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఐద్వా పట్టణ కార్యదర్శులు భూపేందర్ సతీష్ బాబు డి సీతాలక్ష్మి లు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని శ్రీ చైతన్య త్రివేణి శ్రీ విద్య విద్యాసంస్థలలో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ కార్పొరేట్ స్థాయి ఫీజులు వస్తువులు చేస్తున్న విద్యాసంస్థలపై అధికారులు చూసీచూరినట్టు యెహరిస్తున్నారని విమర్శించారు. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి పాఠశాలలో 25 శాతం మంది విద్యార్థులకు ఉచిత విద్య అందించాల్సి ఉండగా అవేమీ ఇక్కడ అమలు జరగటం లేదని వేళలో ఫీజులు వస్తువులు చేస్తూ పుస్తకాల పేరుతో మరి ఇంతగా దోపిడీ చేసుకుంటున్నారని ఆరోపించారు. స్కూల్ నిర్వహించే బస్సులు సైతం ఫిట్నెస్ లేకుండా కనీస భద్రత కూడా లేకుండా వస్తున్నారని ఆర్టిఏ అధికారులు విద్యాసంస్థల నిర్వహించే బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కోరారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి ప్రతి విద్యా సంస్థ ముందు ఫీజుల పట్టికను ఉంచాలని అదేవిధంగా పేరెంట్స్ కమిటీలను ఏర్పాటు చేసి ఫీజులు నియంత్రణ చేపట్టాలని కనీస చట్టాలను కూడా పాటించని విద్యాసంస్థలపై కఠినంగా వ్యవహరించకపోతే ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఐద్వా ఆధ్వర్యంలో పోరాటాలు ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి రాధా కనక శ్రీ సిఐటియు నాయకులు సంతోష్ కుమార్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ 2024 ఫలితాల అవకతవకలపై ఉన్నత స్థాయి దర్యాప్తు జరపాలి

**- నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాలి పిడిఎస్‌యు.**




భద్రాచలం జూన్ 18 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నీట్ 2024 పరీక్ష ఫలితాలపై పరీక్ష ఫలితాల అవకతవకల పై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉన్నత స్థాయి దర్యాప్తు జరపాలని పి.డి.ఎస్.యు జిల్లా కోశాధికారి గణేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే నీట్ పరీక్ష ప్రశ్నపత్రం లీకై ఫలితాల్లో స్కామ్ జరిగినట్లుగా దేశవ్యాప్తంగా విద్యార్థులు ఆరోపిస్తున్నరాని, ఒకే పరీక్ష కేంద్రంలో ఆరుగురు విద్యార్థులకు 720 కి 720 మార్కులు రావడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని , ఒక్కో పరీక్ష పత్రం లీకేజీలో లక్షల రూపాయలు చేతులు మారాయని, లక్షలాది మంది జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాట మాడుతుందని, ఒకే పరీక్ష కేంద్రంలో 67 మందికి ఎలా టాప్ ర్యాంకులు ఎలా వస్తాయని , సుప్రీంకోర్టులో కూడా పలు పిటిషన్లు దాఖలు అయ్యాయని , నీట్ పరీక్ష ఫలితాలు జూన్ 14న విడుదల చేయాల్సింది ఎన్నికల ఫలితాల రోజే 4 న ఎందుకు విడుదల చేశారని వీటన్నిటిని చూస్తే ఫలితాల్లో స్కామ్ జరిగిందని స్పష్టంగా అర్థం అవుతుందని, కావున సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ఉన్నత స్థాయి దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. లేనియెడల పి డి ఎస్ యు ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు.

## జులై 7న వరంగల్లో జరుగు మాదిగల ఆత్మ గౌరవ కవాతు విజయవంతం చేయండి



బొనకల్ జూన్ 18, నిజం చెపుతా%శీ%) మందకృష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ స్థాపించి 30 సంవత్సరాల సందర్భంగా జులై 7న వరంగల్లో మాదిగల ఆత్మగౌరకవాతును నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జానకిపురంలో సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చిలక నాగరాజ్ మాదిగ .ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు. మాదిగ మాట్లాడుతూ మండలంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల గ్రామ కమిటీలు మండల కమిటీలు నిర్వహించుచు వరంగల్లో మాదిగల ఆత్మగౌరవ గ్రామ గ్రామాన కమిటీలు సనాకు సమావేశాలు నిర్వహించుట జరుగుతున్నది యువకులు విద్యార్థులు డ్రెస్ కోడ్ కలిగి ఈ కవాతును విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్, నాయకులు తాళ్లూరి ప్రకాష్,గద్దల ఉపేందర్,కోట దినేష్, కర్లకుంట దాసు,చిలక రేవంత్,కోట గోపి, కోట నాగబాబు, కోట లోకేష్, పెరబత్తిని పవన్ కళ్యాణ్, చిలక వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దత్తాత్రేయ దేవాలయం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 18 (నిజం చెపుతాం) నారాయణఖేడ్ పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ దేవాలయం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన లినారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు అవధూతగిరి మహారాజ్ మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్ ,జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, , పట్టణ అధ్యక్షులు నగేష్ సేట్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు, నాయకులు తదితరులు ఉన్నారు.

## జిహెచ్ఎంసి -హెచ్ ఎం డబ్ల్యు ఎస్ డిపార్ట్మెంట్స్ అధికారుల తో సమీక్ష సమావేశం జరిపిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 18,(నిజం న్యూస్) వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని రామంతపూర్ లో పలు కాలనీలలో రోడ్డు మరమ్మతు , త్రాగే నీటి సంబంధించి , వర్షపు నీటి సమస్య, డ్రైనేజీ సమస్య ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని మంగళవారం రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు హెచ్ఎమ్డబ్ల్యూఎస్ అధికారులు జిఎం రజనీకాంత్ రెడ్డి, ఏ ఈ పల్లె రవీంద్ర, మేనేజర్ కిషన్ హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు ఏఈ శ్వేతా శ్రీ, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్ లతో రామంతపూర్ డివిజన్ వార్డు కార్యాలయంలో ముందస్తు సమీక్ష సమావేశం జరిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ పలు కాలనీలలో రోడ్లపైన డ్రైనేజీకి సంబంధించి మ్యానువల్స్ పైన కవర్లు లేని చోట కవర్లు వేయాలని, రోడ్లు తవ్విన చోట వెంటనే వాటిని మరమ్మతు చేసి మూసివేయాలని, ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి, హెచ్ఎమ్డబ్ల్యూఎస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## బాలవికాస్ నీటి శుద్ధీకరణ పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే




లోకేశ్వరం, జూన్ 17 (నిజం చెపుతాం) లోకేశ్వర%శీ% మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో మంగళవారం బాల వికాస నీటి శుద్దీకరణ పథక ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య రీత్య స్వచ్ఛమైన నీరు అందించడమే లక్ష్యంగా, ఇది ఒక సామాజిక సేవ కార్యక్రమమని , దీనికి సద్వినియోగపరుచుకోవాలని, గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆరోగ్యం బాగుంటేనే వ్యవస్థ బాగుంటుందన్నారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించే లక్ష్యంతో ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో , బాల వికాస ప్రాజెక్టు మేనేజర్ మధుసూదన్ రెడ్డి, ఉమ్మడి అదిలాబాద్ కోఆర్డినేటర్ ప్రసూన్ రెడ్డి , టెక్నికల్ అసిస్టెంట్ భోజన్న, మహేందర్ , మాజీ సర్పంచ్ శైలజ నరేందర్ రెడ్డి , లోకేశ్వరం ఎంపిటిసి జై సాగర్ రావు , విడిసి చైర్మన్ జీవన్ రెడ్డి , మండల,ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఐటీడీఏ పిఓను బదిలీ చేసిన ప్రభుత్వం కొత్త పిఓను తక్షణమే నియమించాలి. జి.ఎస్.పి



భద్రాచలం జూన్ 18 (నిజం చెబుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంఐటీడీఏ ముందు గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో అఖిల భారత మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తవరపు జానకిరామ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయంసత్యనారాయణ మాట్లాడుతూ గత పిఓ బాధ్యతలు తీసుకున్న దగ్గర నుండి ఐటి డీఏలో ఉన్న అన్ని యూనిట్ అధికారులను సమన్వయంతో పనిచేసుకుంటూ ముఖ్యంగా ఏజెన్సీలో విద్య వైద్యం పై ప్రత్యేక దృష్టి సారించి ముందుకు సాగారని భద్రాచలం ఐటిడిఏ పరిధిలో 23 ఏజెన్సీ మండలాలు ఉన్నాయని ఐటిడీపీఓగా వచ్చే అధికారి కనీసం రెండు సంవత్సరాలు పనిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారుఐటీడీఏ అంటేనే ఆదివాసీలకు మినీ కలెక్టరేట్ గా భావించి సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశతో నిత్యం ఐటీడీఏకు ప్రజలు వస్తుంటారని ప్రభుత్వం తక్షణమే ఐఏఎస్ ఆఫీసర్ ను ఐటిడిఏ పిఓగా నియమించి ఆదివాసీల సమస్యలు పరిష్కార మార్గంగా చూడాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాము ఈ యొక్క కార్యక్రమంలో వజ్జ్ వాసు చాపల నాగేంద్రబాబు కిష్ట శ్రీనివాసరావు.

## ములుగు జిల్లాలో వాగులను లూటీ చేస్తున్న ఇసుక దళారులు

**- ములుగు జిల్లా బీఆర్ఎస్వీ నాయకులు దుర్గం రాజ్ కుమార్.**



ఏటూరునాగారం జూన్18 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ములుగు జిల్లాలోని వాగులలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుక దళారులపై ఎలాంటి చర్యలు లేవని యదేచ్చగా ఇసుకను క్వారీలను ఏర్పాటు చేసి టన్నులకొద్దీ ఇసుకను తవ్వి అక్రమంగా రవాణా చేస్తున్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదని ములుగు జిల్లా టిఆర్ఎస్వి జిల్లా నాయకులు రాజ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాగానే దళారులకు స్వేచ్ఛనిచ్చిందని ఈరోజు అక్రమంగా వాగులలో నుండి ఇసుకను తరలిస్తుంటే మైనింగ్ అధికారులు ఇసుక మాఫియా ఇస్తున్న లంచాలకు ఆశపడి తూతూ మంత్రంగా చూడనట్టువ్యవహరిస్తున్నారని వెంటనే ములుగు జిల్లా కలెక్టర్ అధికారులు క్వారీలను మూసివేసి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వారిపై లారీ ఓనర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్న మంత్రి సీతక్క తన సొంత నియోజకవర్గంలో ఇలా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న కానీ సీతక్క పట్టించుకోవడం లేదు రేవంత్ రెడ్డి కనీసం ఏజెన్సీ ప్రాంతాల్లో వాగులను ఇసుకను అక్రమంగా తరలిస్తుంటే కండ్లు మూసుకొని నిద్రపోతున్నాడని ఈ సందర్భంగా ప్రశ్నించారు. వెంటనే ఈ ఇసుక క్వారీలను ఆపకపోతే ఏజెన్సీ ప్రాంతాలలోని ప్రజలతో పెద్ద ఎత్తున ఉద్యమాలను ప్రారంభిస్తామనితెలియజేశారు.

## అందరి క్షేమమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.**
**- వరదల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.**
**- జిల్లా యంత్రాంగానికి ప్రజలు సహకరించాలి.**



ఏటూరునాగారం(ప్రాజెక్ట్ నగర్)జూన్18 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రజల అందరి క్షేమమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ గోవిందరావుపేట మండలంలోని ప్రాజెక్ట్ నగర్ వరద ముంపు గ్రామాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామస్తులతో మాట్లాడుతూ వరదల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాగు వరద ప్రవాహ ఉధృతి పెరిగే సమయంలో గృహాలను విడిచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే పునరావాస కేంద్రాలలో అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేస్తామని ప్రజలు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని తెలిపారు. జంపన్న వాగు పరివాహక ప్రాంతంలో ఉండే గ్రామాలు జాగ్రత్తగా ఉండాలని స్థానిక అధికారులు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ నగర్ గ్రామంలో గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు వరదల కారణంగా జరిగిన ప్రమాదాన్ని వరద ఉధృతి తీరును స్థానిక గ్రామస్తులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ముంపుకు గురైన గ్రామస్తులు తమకు నూతన గృహాలను నిర్మించాలని గ్రామస్తులు కలెక్టర్ ను కోరగా వాటిపై అన్ని విధాలుగా అధికారులతో కూలంకషంగా చర్చించి తమ నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు.నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటి సరిగా కలెక్టర్ తమ గ్రామానికి రావడం తో ప్రాజెక్ట్ నగర్ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట తహసిల్దార్ సుజన్ కుమార్ , ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి , స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాలలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్.**





ఏటూరునాగారం(కొండాయి)జూన్18 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:వర్షాకాలంలో వరద ముంపు ప్రాంతాలలో ఎలాంటి ప్రాణాష్టం జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ దివాకర అధికారులకు సూచించారు. మంగళవారం ఏటూరునాగారం మండలంలోని కొండాయి వరద ముంపు ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత వర్షాకాలంలో జరిగిన ఘటనలు పొరపాట్లు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని, వరదల సమయంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గత వర్షాకాలంలో జంపన్న వాగు పరివాహక ప్రాంతంలో ఉన్న కొండాయి గ్రామంలోకి వరద నీరు ఏ విధంగా వచ్చింది , ప్రవాహ ఉధృతి ఏ మేరకు ఉంది అనే అంశాలను స్థానిక తహసిల్దారును అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని , గ్రామస్తులు సహకరిస్తే అన్ని సమస్యలు పరిష్కరించడానికి సులభంగా ఉంటుందని తెలిపారు. 35 లక్షల రూపాయల నిధులతో ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో కొండాయి వంతెన పై జరుగుతున్న తాత్కాలిక వంతెన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. వంతెన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం మండల తహసిల్దార్ జగదీశ్వర్ , పంచాయతీ కార్యదర్శి, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమగ్ర విచారణతో నేరస్తులకు న్యాయస్థానం ద్వార శిక్ష పడే విధంగా పోలీస్ అధికారులు బాధ్యతగా కృషి చేయాలి

**- వర్టికల్స్ సమర్థవంతంగా అమలయ్యేలా చూడాలి**
**- బాధితుల పిర్యాదులకు వెంటనే స్పందించాలి, సత్వర న్యాయం చేస్తామనే నమ్మకం, భరోసా కలిగించాలి**
**- పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్**






రామగుండం జూన్ 18, (నిజం చెపుతాం) పెద్దపల్లి జిల్లా:రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోనీ డీసీపీ, ఏసీపీ లు, సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో కమీషనరెట్ లో యు ఐ కేసులు, గ్రేవ్ యు ఐ లాంగ్ పెండింగ్‌లో కేసుల పరిష్కారం, ఎస్సీ/ఎస్టి యు ఐ కేసులు, విమెన్ ఎగైనెస్ట్ కేసులు, పి ఓ సి ఎస్ ఓ కేసుల పరిష్కారం, ఎన్ డి పి ఎస్ యాక్ట్ కేసుల, ఎన్ హెచ్ ఆర్ సి , ఎస్ హెచ్ ఆర్ సి మరియు మహిళా కమిషన్‌కు సంబంధించిన అప్పీల్ పిటిషన్ పెండింగ్ పై రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.(ఐజి) సమీక్షా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ..... అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. ప్రతి సిడి ఫైల్ ను, అందులో ఉన్న డాక్యుమెంట్స్ ను పరిశీలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని, పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలన్నారు. ప్రతి ఫైల్ లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపరచాలని, నేర చేదన కంటే, నేర నివారణ చాలా ముఖ్యమని తెలిపారు. సమన్స్, వారంట్స్ ఎగ్సిక్యూటివ్ చేయాలని, క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని ప్రోయాక్టివ్ పోలీసింగ్ పై అధికారులు సిబ్బంది దృష్టిసారించాలని సూచించారు. బాధతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పిటిషన్ లకు వెంటనే స్పందించాలి. సామన్య ప్రజలకు చట్టపరిధిలో ఏవిధంగా న్యాయం చేయగలమో అలోచించి దానికి తగ్గట్లుగానే ప్రజలకు న్యాయం జరుగుతుంది అని వారికీ నమ్మకం , భరోసా కలిగించాలి. పోలీస్ స్టేషన్ కి వచ్చే ప్రతి దరఖాస్తును ప్రాపర్ గా ఎంక్వైరీ చేసి, ఎంక్వైరీ రిపోర్టును ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటం చాలా ముఖ్యం అని అన్నారు. పాయింట్ బుక్స్ చెక్ చేయాలి. కే డి, డి సి,సస్పెక్ట్ షీట్స్ ఉన్న ఇండ్లను చెక్ చేయాలి. రిసెప్షన్, ఎస్.హెచ్.ఒ, కమ్యూనిటి పోలిసింగ్ ఇలా పోలీసు స్టేషన్ కి సంబందించిన అన్ని విభాగాల ఫంక్షనల్ వర్టికల్స్ గురించి వారి యొక్క పనితీరు గురించి అడిగి తెలుసుకొని నిరంతరం ఎస్ఐ పర్యవేక్షణ చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలతో మంచి సత్సంబందాలు కలిగి ఉండాలి అప్పుడు సమాచారం వ్యవస్థ పటిష్టం గా ఉంటుంది. ఏదైనా నేరం జరిగినప్పుడు ఆపడానికి ప్రయత్నం చేస్తారు. ఏదైనా సమస్య వస్తే దాని పరిష్కారా మార్గం తెలిసి ఉండాలి. ప్రతి ఒక్కరు తాము చేసే విధులపై పూర్తి అవగాహన కలిగి యుండాలి అని అధికారులకు సూచించారు.ఏదైనా సంఘటన జరిగినప్పుడు వేంటనే ఘటన స్థలంకి వెంటనే వెళ్ళాలి. పరిస్థితి లు అదుపులో ఉండేలాగా చూడాలి. ప్రతి వారం పోలీస్ స్టేషన్ లో కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ తో సమావేశం ఏర్పాటు చేయాలి. కోర్టులో ట్రయిల్ నడిచే సమయంలో పోలీస్ అధికారులు నిందితులకు శిక్ష పడేలా నేర సంఘటన లో జరిగిన నిజం చెప్పే లాగా సాక్షులను మోటివేట్ చేయాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్), ప్రమాదాలకు గల కారణాలను గుర్తించాలి. వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.ల్యాండ్ కేసులు, సివిల్ కేసులలో ఎస్ఓపి ప్రకారం పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలి. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు పాల్పడే వారిపై నిఘా ఉండాలి ప్రతి 15 రోజులకు ఒకసారి పిలిపించి మాట్లాడాలి. జి2/ సిసిసి పిటిషన్లు పెండింగ్ లేకుండా త్వరత గతికన పూర్తి చేయాలి. పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల విక్రయాలతో పాటు, రవాణాకు పాల్పడుతున్న వారిపై నజరు పెట్టాలని, ముఖ్యంగా గంజాయితో పాటు నిషేధిత పొగాకు ఉత్పత్తులను అమ్మకాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించడంతో పాటు వారిపై పీడీ యాక్ట్ క్రింద నమోదు చేయాలని, పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. సైబర్ నేరాల్లో ఫ్రీజ్ అయిన డబ్బులను త్వరగా బాధితులకు ఇప్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశం లో మంచిర్యాల డీసీపీ అశోక్ కుమార్ ఐపిఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, మంచిర్యాల జోన్ సీఐ లు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రామచందర్ రావు, సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ బుద్దె స్వామి, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మూర్తి లింగయ్య, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్, ఎన్ ఐ బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు, ఆర్ఐ లు,ఎస్ఐ లు పాల్గొన్నారు.

## యదేచ్ఛగా మందు కొడుతూ... విధుల నిర్వహణ

**● మానుకోట రవాణాశాఖ కార్యాలయంలో ని ఒక ఉద్యోగి నిర్వాహకం.**
**● పట్టపగలు ఎండ దెబ్బకు తాళలేక బీర్ సీసా ముందు పెట్టుకుని తాగుతూ కంప్యూటర్ వర్క్ చేస్తున్న ఉద్యోగి.**
**● ఇది ప్రభుత్వ ఆఫీస్ అని కూడా చూడకుండా కనీసం ఇంగిత జ్ఞానం కూడా లేకుండా, ఎవరు చూస్తే నాకేంటి నన్ను ఎవరు ఏమి చేయలేరు అన్న ధీమా!**
**● ఇటీవలన మానుకోట రవాణా శాఖ కార్యాలయంపై ఏసీబీ అధికారులు దాడి చేసిన బుద్ధి రానీ ఉద్యోగస్తులు.**
**● మద్యం షాపుగా మారిన మానుకోట జిల్లా రవాణా శాఖ కార్యాలయం..**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 18, (నిజం న్యూస్)ఆన్ డ్యూటీ లోనే యథేచ్ఛగా మద్యం సేవిస్తున్న మానుకోట జిల్లా రవాణా శాఖ ఉద్యోగులు.నిరంతరం ప్రజలతో రద్దీగా ఉండే కార్యాలయంలో యథేచ్ఛగామద్యం సేవిస్తున్న వైనం. బీర్ బాటిళ్లు పక్కనే పెట్టుకొని విధుల నిర్వహణ చేస్తున్న ఒక ప్రభుత్వ ఉద్యోగి.తమను ఎవరు ఏమి చేయాలేరని ధీమాతో మద్యం సేవించి విధులు నిర్వహణ.ఇటీవల కాలంలోనే రవాణా శాఖ కార్యక్రమంలో ఏసిబి దాడులు అయిన మారని అధికారుల తీరు.షోషల్ మీడియా లో వైరల్ అవుతున్న వీడియో. ఇలాంటి తాగుబోతు ఉద్యోగస్తులు ఉన్నంతకాలం ఇలాంటి వార్తలు వైరల్ అవుతూనే ఉంటాయి. సంబంధిత అధికారులు, జిల్లా పాలనాధికా రి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## అంగన్వాడి టీచర్ కుటుంబానికి 50 వేల చెక్కును అధించిన మంత్రి సీతక్క



ఏటూరునాగారం జూన్18నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:అంగన్వాడి టీచర్ రడం సుజాత కుటుంబానికి 50 వేల రూపాయల చెక్కును రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అందజేశారు.మంగళవారం రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఇటీవల హత్యకు గురైన అంగన్వాడి టీచర్ రడం సుజాత కుటుంబాన్ని పరామర్శించి నివాళులు అర్పించి 50 వేళ రూపాయల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనిన ఐసీడీఎస్ అధికారులు తదితరలు పాల్గొన్నారు.

## సత్యవతి రాథోడ్, తక్కల్లపల్లి రవీందర్రావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొనున్నారా?



**- భారాస ఎమ్మెల్సీలకు కాంగ్రెస్ వల?.**
**- కడియం శ్రీహరిని రంగంలోకి దింపిన కాంగ్రెస్ అదిష్టానం.**
**- తెలుగుదేశం లో ఉన్నప్పటి నుండి కడియం శ్రీహరికి సన్నిహితులుగా ఉన్న మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతిని ధి, జూన్ 18, (నిజం న్యూస్) శాసనమండలిలో బలం పెంచుకునే దిశగా పావులు కదుపుతున్నకాంగ్రెస్.ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారాసను బలంగా దెబ్బకొట్టాలనే ఆలోచనతో పావులు కదుపుతున్న కాంగ్రెస్ పార్టీ.ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, బండా ప్రకాష్ లకు కాంగ్రెస్ కండువా కప్పించాలని మాజీయంపి రామసహాయం సురేందర్ రెడ్డి సహాయం కోరిన కాంగ్రెస్ పార్టీ.వారిద్దరితో చర్చించే బాధ్యత ఖమ్మం యంపి రామసహాయం రఘురాంరెడ్డి కి అప్పగింత.ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆరుగురు ఎమ్మెల్సీలలో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, సిరికొండ మధుసూదనాచారి మినహా, మిగిలిన నలుగురి పైన కాంగ్రెస్ గురి పెట్టింది. ఎలాగైనా కొద్దికాలం లోనే వారిని కాంగ్రెస్ పార్టీ లో చేర్చు కునే చేయాలి అని పావులు కదుపుతున్నట్లు తెలుస్తుంది. ఇదే జరిగితే మహబూబాబాద్ జిల్లాలో బి ఆర్ ఎస్ పార్టీకి ఎమ్మెల్యేలు కానీ, ఎమ్మెల్సీ లే కానీ ఎవరూ లేకుండా ఖాళీ అవుతుందని రాజకీయ పరిశీలకుల అంచనా.

## అత్యవసర వాహనాలు ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా మేనేజర్ బత్తిని మహేష్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 18 (నిజం న్యూస్ ) అత్యవసర వాహనాలు ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ , జిల్లా కేంద్రం లో గంగారాం, దోర్నకల్, కురవి, మహబూబాబాద్ ప్రాంతాలకు చెందిన అంబులెన్స్ లోని పలు రికార్డులు తనిఖీ చేసి, మెడికల్ ఎక్విప్మెంట్ మరియు మందులు ఆక్సిజన్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని తెలియపరిచారు. వచ్చే వానాకాలంలో, రోగులను తగిన సమయాల్లో ఆసుపత్రులలో చేర్చాలని, ఈ కార్యక్రమంలో ఈయంటీ. రవి, శామీనా, బంగారి, నరేష్ పైలట్ జక్కుల వీరన్న, కొడారి రాజు, సైదులు, రాము సిబ్బంది ఉన్నారు.

## మంత్రి సీతక్క సేవలకు చిరకాలం రుణపడి ఉంటాం..

**- అడగ్గానే హక్కున చేర్చుకునే నైజం మన సీతక్క కే సొంతం**
**- నర్సింహాసాగర్ గ్రామ ప్రజలు.**

మంగపేట,జూన్,18 (నిజం న్యూస్)ఊరుకు బస్సు కావాలని అడగ్గానే వెంటనే స్పందించి ఒక్కరోజు కాల వ్యవదిలో బస్సు ని ప్రారంభించడము పై నర్సింహాసాగర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై హర్షం వ్యక్తపరచారు తమ సమస్యలపై వెంటనే స్పందిస్తున్న మంత్రి సీతక్క కి రుణపడి ఉంటామని కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు కొనియాడారు .కార్యక్రమములో ఆ గ్రామ పార్టీ అధ్యక్షులు తాటినేని హరికృష్ణ,మండల పార్టీ ఉపాధ్యాక్షులు గాదే శ్రావణ్,మండల యూత్ అధ్యక్షులు మురుకుట్ల నరేందర్,జిల్లా బిసి సెల్ ప్రధానకార్యదర్శి కాటబొయిన నర్సింహారావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు లోకు సత్యం,గూడూరు రామ్మూర్తి,అన్నల వెంకన్న, శేషగిరి, నర్సింహారావు, గుడురి రవి,బుచ్చి రాములు,దోమల నరేందర్, కుంటా శంకర్,బండారి వెంకటేశ్వర్లు,ఉప్పలపాటి ప్రభాకర్,మూతినేని నర్సింహారావు,యూత్ నాయకులు,కొడమ్ శ్రీకంత్ బొడ సతీష్,నైనారపు రాజు,వెల్పులగణేష్,తదితరులు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.



# ఫ్యాబ్ సిటీ రైతుల సమస్యలను పరిష్కరిస్తాం

**- మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.**



మహేశ్వరం, జూన్ 18 నిజం, న్యూస్ ప్రతినిధి:ఫ్యాబ్ సిటీలో భూములు కోల్పోయిన రైతుల సమస్యలను త్వరలోనే పరిష్కరించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం తుక్కుగూడ మున్సిపాలిటీ జె న్నాయిగూడలో ఉన్న రైతుల భూమి వివరాలను ధరణి కమిటీ చైర్మన్ కోదండ రెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫ్యాబ్ సిటీలో భూములు కోల్పోయిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. త్వరలోనే జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో మాట్లాడి రైతుల సమస్యలను తీర్చనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు జడ్పిటిసి బొ క్క జంగారెడ్డి, నాయకులు బోధ జైపాల్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, వ త్తుల రఘుపతి, దామోదర్ రెడ్డి, యాదయ్య, రైతులు మాధవరెడ్డి, పాండురంగారెడ్డి అనంతరెడ్డి, బిక్షపతి, వెంకటేష్, జంగయ్య, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు ఇబ్బందులను కలగజేస్తే కఠిన చర్యలు

**- జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి.**



మహేశ్వరం, జూన్ 18 నిజం, న్యూస్ ప్రతినిధి:రోగులకు ఇబ్బందులను కలగజేస్తే సంబంధిత డాక్టర్లపై, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని జెడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆమె ఆకస్మికంగా తనిఖీలను నిర్వహించారు. హెల్త్ సెంటర్ లో కొంతమంది ఉద్యోగులు గైర్హాజరైన సిబ్బందిపై ఆమె ఆగ్రహం వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డాక్టర్లు రోగుల పట్ల ప్రేమగా వ్యవహరించాలని ఆమె అన్నారు. దవాఖాలలో ఆపరేషన్ థియేటర్ ను ఎందుకు వినియోగించడం లేదని ఆమె ప్రశ్నించారు. ఆపరేషన్ థియేటర్ ను వాడుకలోకి తీసుకురావాలని ఆమె సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దవాఖానాలను పటిష్ట పరచడం జరుగుతుందని ఆమె అన్నారు. ప్రభుత్వ దవాఖానాలోనే మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీపీ సునీత ఆంధ్యా నాయక్, ఎంపీటీసీ సుదర్శన్ యాదవ్, విజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ రాజు నాయక్ నాయకులు ఎస్. కే ఆజాం, ఆవుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# 20న హైదరాబాదుకు రానున్న కేంద్రమంత్రులు గంగాపురం కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ రాక

**- అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, శేర్లింగంపల్లి ఇన్చార్జి రవికుమార్ యాదవ్**





జూన్ 18శేరిలింగంపల్లి (నిజాం న్యూస్):-రేపు జరగబోయే కార్యక్రమాలను పార్టీ సూచించిన, చేపట్టవలసిన కార్యక్రమాలు,విధి విధానాల గురించి మంగళవారం మసీదు బండ కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సమావేశం కావడం జరిగింది. మంగళవారం కొండాపూర్ ,మసీద్ బండ కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు అధ్యక్షతన నిర్వహించిన డివిజన్ అధ్యక్షులు ఆపై స్థాయి నాయకుల సమావేశంలో రంగారెడ్డి జిల్లా (అర్బన్) అధ్యక్షులు సామా రంగారెడ్డి,కసిరెడ్డి భాస్కర్ రెడ్డి,కో కన్వీనర్ మనిభూషణ్, రామరాజు,నవతా రెడ్డి,వెలగా శ్రీనివాస్,నరేందర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు శ్రీధర్,ఆంజనేయులు, నరసింగ్ రావు,నవీన్ గౌడ్,కృష్ణ ముదిరాజ్,కమలాకర్ రెడ్డి,రాజు శెట్టి,సీనియర్ నాయకులు వసంత్ కుమార్ యాదవ్,కృష్ణం రాజు, నరేందర్ ముదిరాజ్,దయాకర్, శేషయ్య,చారి,సీతా రామరాజు, రవీందర్ రెడ్డి,నరసింహ రావు,రాజు,కేశవ,పద్మ, మేరీ ,రేణుకా,రామిరెడ్డి,ఇతర నాయకులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం రానున్న కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్,కీ నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో తరలివెళ్ళి ఘన స్వాగతం పలకాలని తెలియజేశారు,అలాగే రాబోయే రోజుల్లో పార్టీ చేపట్టే కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని కోరారు,పార్టీ బలోపేతానికి చేయవలసిన పనుల కార్యాచరణపై దిశా నిర్దేశం చేసారు, ప్రతి ఒక్కరూ వారి వారి బూత్ లు, డివిజన్ల లలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పార్టీ నాయకుల దృష్టికి తీసుకువచ్చి ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు, నాయకులు అందరూ మీకు అందుబాటులో ఉంటారని అన్నారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హెరిటేజ్ పాడి రైతులకు 2 లక్షల ప్రమాద బీమా

**- హెరిటేజ్ డైరీ ఆధ్వర్యంలో పాడి రైతులకు అవగాహన.**
**- హెరిటేజ్ డైరీ జోనల్ ఇంచార్జ్ సత్యనారాయణ.**
**- రీజినల్ హెడ్ నర్సింగ్ రావు.**



మహేశ్వరం, జూన్ 18 నిజం, న్యూస్ ప్రతినిధి:రైతులు వ్యవసాయానికి అనుబంధ పాడి పరిశ్రమ చేపట్టి లాభాలు గడించాలని హెరిటేజ్ డైరీ జోనల్ ఇంచార్జ్ సత్యనారాయణ,రీజినల్ హెడ్ నర్సింగ్ రావు, ఏరియా మేనేజర్ వెంకటేశం, కొత్తూరు బీఎంసీ ఇన్చార్జి శ్రీనివాస్ నాయుడు, సూపర్ వైజర్ వెంకట్ రామ్ రెడ్డి అన్నారు. డైరీ కి పాలు పోసే ప్రతి రైతుకి రెండు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు వారు తెలిపారు.మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల గ్రామంలో మంగళవారం హెరిటేజ్ ఆధ్వర్యంలో పాడి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్యనారాయణ నర్సింగ్ రావు, వెంకటేశం పాల్గొన్నారు.హెరిటేజ్ ద్వారా కల్పిస్తున్న సదుపాయాలను పాటి రైతులకు వివరించారు. సబ్సిడీపై దాన,పాడి ఆవులకు ఇన్సూరెన్స్,రుణ సదుపాయం సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. పశుపోషణ గురించి అవగాహన కల్పించారు. హెరిటేజ్ పాడి రైతులకు పది రోజులకు ఒక సారి రైతులకు అమౌంటు అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు ప్రమాద బీమా పాత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రావిరాల గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- జిల్లా పరిషత్ హై స్కూల్.**
**- 1983- 84 బ్యాచ్ పూర్వ విద్యార్థులు.**



మహేశ్వరం, జూన్ 18 నిజం, న్యూస్ ప్రతినిధి: జిల్లా పరిషత్ హై స్కూల్ 1983-84 బ్యాచ్ కు చెందిన అందరూ మంగళవారం వారు చదివిన మంఖాల్ పాఠశాల లో కలిసి వారి గురువులను సన్మానించి పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. సుమారు 40 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వారు మంఖాల్ పాఠశాల విద్యార్థులకు ఐదు కంప్యూటర్లు ఇప్పించి కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ కుమార్ సింహారెడ్డి, వినోద, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, నర్సింహ, చంద్రశేఖర్ రెడ్డి, జ్యోతి, పద్మ, సురేందర్, నరసింహ, ప్రభాకర్, గణేష్, శుక్లా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింహ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు అందరూ పాఠశాలలో ఉన్న అన్ని వసతులను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని మంచి మార్కులతో పాస్ కావాలని ఆకాంక్షించారు. పదవ తరగతిలో పదికి పది జిపిఏ సాధించిన విద్యార్థులకు పదివేల రూపాయలు నగదు బహుమతి ఇస్తామని ఆయన ప్రకటించారు.

# మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తోనే నియోజకవర్గం అభివృద్ధి

**- టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మంత్రి రాజేష్.**



మహేశ్వరం, జూన్ 18 నిజం, న్యూస్ ప్రతినిధి:మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తోనే నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని పెండ్యాల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మంత్రి రాజేష్ అన్నారు. మంగళవారం పెండ్యాల చౌరస్తాలో నూతనంగా ట్రాన్స్ఫార్మర్ ను ఎమ్మెల్యే సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరం మండలంలో అన్ని గ్రామాలు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవతోనే అభివృద్ధి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాజకీయాలకతీతంగా ఆమె ఎన్నో అభివృద్ధి పనులు చేసినట్లు ఆయన వివరించారు.

# విద్యార్థుల కోసం అదనపు బస్సులు నడపాలి

**- సమయానికి బస్సులు లేక విద్యార్థుల అవస్థలు**



చేవెళ్ల, జూన్18 (నిజం న్యూస్) : విద్యార్థులు బస్సుల వల్ల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు, ప్రయాణికుల సౌకర్యార్థం అదనపు బస్సులు నడిపించాలని భాజపా చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అతెల్లి అనంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇస్తున్నామని చెప్పి, బస్సుల సంఖ్యను పూర్తిగా తగ్గించిందని ఆరోపించారు. గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చదువుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు సైతం సమయానికి బస్సులు లేక తరగతులకు చేరుకోలేకపోతున్నారన్నారు. గతంతో పోలిస్తే బస్సు సర్వీసుల సంఖ్య తగ్గిందని పేర్కొన్నారు. విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని గ్రామాల నుంచి ఉదయం సాయంత్రం సమయానుకూలంగా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను డిమాండ్ చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం బస్సుల సంఖ్యను పెంచాలని, లేదంటే భాజపా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం టౌన్ అధ్యక్షులు బండారి చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు మల్గారి మచ్చేందర్ రెడ్డి, జయసింహా రెడ్డి, వడ్డే గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- చేవెళ్ల తాజా మాజీ సర్పంచ్ బండారి శైలజా ఆగిరెడ్డి**



చేవెళ్ల, జూన్18 (నిజం న్యూస్) : వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల తాజా మాజీ సర్పంచ్ బండారి శైలజా ఆగిరెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ప్రస్తుతం వాతావరణంలో వచ్చిన మార్పులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని, వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసర ప్రాంతాలలో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలని, లేదంటే నీటిలో దోమలు వృద్ధి చెందే ప్రమాదం ఉందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. నీటి ద్వారా వచ్చే వ్యాధులను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు అధికంగా వచ్చే ప్రమాదం ఉన్నందున రద్దీగా ఉండే ప్రదేశాలకు వెళ్లొద్దన్నారు. ఫంగల్ ఇన్ఫెక్షన్ల నివారణ కోసం కాచివడబోసిన నీటినే తాగాలన్నారు. దోమలు దరిచేరకుండా దోమ నిరోధకాలు, దోమ తెరలు వాడాలని తెలిపారు, చిన్నపాటి జ్వరం వచ్చినా ఆసుప్రతికి వెళ్లి వెద్యులను సంప్రదించాలని కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

**విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి..**

పాఠశాలలు తిరిగి ప్రారంభం అయిన నేపథ్యంలో పిల్లలు స్కూల్ బస్సు ఎక్కేటప్పుడు తల్లిదండ్రులు దగ్గర ఉండి జాగ్రత్తగా బస్సులు ఎక్కించాలని సూచించారు. హాస్టలల్లో ఉండే విద్యార్థులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని, హాస్టలల్లో అధికారులు తనిఖీలు చేయాలని కోరారు.

# లేబర్ కార్డు దారులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించిన సి ఎస్సి సెంటర్ చిక్కడపల్లి బృందం



కేశంపేట జూన్ 18(నిజం చెపుతాం)కేశంపేట మండలం వేముల నర్వ గ్రామంలోని బస్టాండ్ ఆవరణంలో ఈ రోజు ఉదయం 9 గంటలకు లేబర్ కార్డు భవన నిర్మాణ కార్మికుల కార్డు ఉన్న 46 మందికి ఉచిత ఆరోగ్యం పరీక్షలు నిర్వహించారు.లేబర్ కార్డు ఉన్న వారికి బీపీ, షుగర్, బ్లడ్ టెస్ట్, నిర్వహించి రిపోర్ట్స్ ను మూడు రోజులో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ సి సెంటర్ సోమాజిగూడ వంశీ సంజయ్ బృందం, గ్రామ యువజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి



మహేశ్వరం, జూన్ 18 నిజం, న్యూస్ ప్రతినిధి: గాంధీభవన్ లో, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, %ఎశ్రీఏ% మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరటం జరిగింది. ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు 250 గజాల ఇంటిస్థలం, ఫెన్షన్, %తీఏ% బస్సు లో ఉచిత ప్రయాణం మొదలైన సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇవ్వటం జరిగిందని వారు గుర్తు చేశారు. వాటిని వెంటనే నెరవేర్చాలని కోరారు.దీనిపై మహేశకుమార్ స్పందిస్తూ ఈ విషయం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఉద్యమకారులను గుర్తించటం కోసం కమిటీ వేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉద్యమకారులకు ఇంటిస్థలం ఇస్తామని చెప్పారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఉద్యమ కారుల ఫోరమ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, ఫోరం రాష్ట్ర నాయకులు పల్నాటి నరేష్ నేత, నియోజకవర్గం నాయకులు వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

# 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ నులిపురుగుల మాత్రలు వేయించాలి

**- మాడ్గుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మోహన్..**



మాడ్గుల జూన్ 18 ( నిజం చెపుతాం) : నులిపురుగుల మాత్రలతో బాలబాలికలలో మానసిక ఆరోగ్య పరిస్థితి మెరుగు అవుతుందని డాక్టర్ మోహన్ అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ,అంగన్వాడి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల,కాలేజీ,కస్తూర్బా టీచర్లకు నులిపురుగుల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహిరు.ప్రభుత్వ వైద్య అధికారి మోహన్ మాట్లాడుతు ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ మధ్యాహ్న భోజనం తర్వాత నులిపురుగుల మాత్ర మింగించాలని ఈ మాత్రల వలన చిన్నారులకు ఎలాంటి దుష్ఫలితాలు రావని వివరించారు.మాత్రలు మింగించడం వలన పిల్లలలో నులిపురుగులు చనిపోయి మానసిక శారీరక పెరుగుదల జరుగుతుందని చెప్పారు.ఈనెల 20న విద్యార్థిని, విద్యార్థుల అందరినీ తల్లిదండ్రులు పాఠశాలలకు పంపించి నులిపురుగుల మాత్రలను మింగించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో దినకర్,అలివేలు, మంగమ్మ,మనోహర్ రెడ్డి, ఏఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలి

**- గాలిలో మెడలు కట్టినట్టు మాట్లాడడం సరికాదు**
**- యూత్ కాంగ్రెస్ చేవెళ్ల మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్**



చేవెళ్ల, జూన్18 (నిజం న్యూస్):వాస్తవం ఏంటి అవాస్తవమేమిటని బీజేపీ నాయకులు తెలుసుకోవాలని, గాలిలో మెడలు కట్టనట్టు ఊరికేనే కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ఆరోపణలు చేయడం సరికాదని యూత్ కాంగ్రెస్ చేవెళ్ల మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ అన్నారు. చేవెళ్ల బీజేపీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేసే ప్రకటన చేసిన నేపథ్యంలో నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సుశాంత్ తో కలిసి నేరుగా ఆర్టీసీ టి ఏ శ్రీనివాస్ దగ్గరకు వెళ్లి మాట్లాడడం జరిగిందన్నారు.

## అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలి

**- తెలంగాణ అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ ( ఏఐటీయూసీఅనుబంధం) ఆధ్వర్యంలో సిడిపిఓ కు వినతి.**
**- సమస్యలు వెంటనే పరిష్కరించాల్సిందే, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి, అంగన్వాడి అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లారీశ్వరి డిమాండ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, జూన్ 18, (నిజం న్యూస్) తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ఎఐటియుసి అనుబంధం రాష్ట్ర సమితి పిలుపుమేరకు మానుకోట జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఐసిడిఎస్ లలో వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మహబూబాద్ జిల్లా కేంద్రంలో మంగళవారం అంగన్వాడీల ఆధ్వర్యంలో సిడిపిఓ రాజ్యలక్ష్మి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి అంగన్వాడి అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లారీశ్వరి లు మాట్లాడుతూ, అంగన్వాడి టీచర్లకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు, హెల్పర్లకు కనీస వేతనం 21 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ సెంటర్లకు అద్దె భవనాల్లో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే కొత్త ప్రభుత్వం స్థలం కేటాయించి అంగన్వాడి సెంటర్లకు భవనాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రెండు లక్షల రూపాయలు, హెల్పర్లకు లక్ష రూపాయలు వెంటనే అందించాలన్నారు. సమ్మె కాలంలో వేతనాలు చెల్లించాలన్నారు. పెండింగ్ లో ఉన్న అద్దె, గ్యాస్ బిల్స్ వెంటనే విడుదల చేయాలన్నారు. ఎంపీపీ ఎస్ పాఠశాలలలో క్లబ్ అయినటువంటి అంగన్వాడీ సెంటర్లను ప్రభుత్వ నిర్ణయాలకు విరుద్ధంగా ఏకపక్షంగా ఇష్టారీతిన బయటకు పంపించే చర్యలను మానుకోవాలన్నారు. తదితర సమస్యలపై సిడిపిఓ కి వినతి పత్రం అందించారు. సిడిపిఓ మాట్లాడుతూ, ప్రభుత్వ దృష్టికి సమస్యలన్నీ తీసుకువెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు లలిత, కీసర సౌమ్య ,పెరుగు వరలక్ష్మి, రజియా, శివకుమారి ,పద్మ, స్వప్న, భానుమతి , పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న,తదితరులు పాల్గొన్నారు,

## నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

**- సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి డిమాండ్.**



సిపిఐ భూ పోరాట కాలనీలో మంగళవారం భూ పోరాట వాసు లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి వెలుగు స్రావన్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని మోసం చేసిన సంగతి ప్రజలందరికీ తెలుసు అన్నారు. అందుకే ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించారన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదలందరికీ ఇంటి స్థలాలు ఇచ్చి పేదలు వేసుకున్న గుడిసెలకు ఇంటి పట్టాలు ఇంటి నెంబర్లు ఇవ్వాలని పిలుపునిచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో టిఆర్ఎస్ నాయకుల భూ దందాలు రియల్ ఎస్టేట్ దండాలు తో ప్రభుత్వ భూములని ఆనాటి బిఆర్ఎస్ నాయకులు దోచుకున్నారన్నారు. కొత్తగా వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ భూమిని ఎవరు దోచుకున్నారో ఆ భూమిని అంతా స్వాధీనం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పేదలు వేసుకున్న గుడిసెలకు ఇంటి పట్టాలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఇల్లు కట్టించి ఇవ్వాలని అన్నారు. అర్హులందరికీ ప్రజా పాలనలో అప్లై చేసుకున్న ప్రభుత్వ పథకాలన్నీటిని అందించాలని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల పక్షాన పని చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లినవీన్ ,నర్రా శ్రావణ్, వెలుగు శ్రవణ్ ,ఆబోతు అశోక్, వంకాయలపాటి చిరంజీవి, రాగం మల్లయ్య, మిర్యాల మల్లికార్జున్, కోన సత్యం, బాలాజీ, హర్షవర్ధన్ భూ పోరాట కాలనీవాసులు పాల్గొన్నారు.

## 11వ డివిజన్ కార్పొరేటర్ తల్లి పార్థివ దేహాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సతీమణి



రామగుండం జూన్ 18, (నిజం చెపుతా%శీ%) పెద్దపల్లి జిల్లా: రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని,గోదావరిఖని గురువారం రోజున, 11డివిజన్ కార్పొరేటర్ తల్లి పెద్దల్లి మద్నమ్మ ,కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ...పెద్దల్లి మద్నమ్మ గురువారం రోజున స్వర్గస్తురాలైన విషయం తెలుసుకొని, వారి నివాసానికి రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ వెళ్లి ,వారి పార్థివ దేహానికి పూలమాలవేసి, తన ఆత్మ శాంతించాలని ఆ దేవుని వేడుకొని,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో... కార్పొరేటర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్లో ముగిసిన స్ఫూర్తి ట్రైన్ ది ట్రైనర్ వర్క్ షాప్ శిక్షణ తరగతులు.





మహబూబాబాద్ జిల్లా ప్రతి నిధి, జూన్ 18, (నిజం న్యూస్) హైదరాబాద్ ఇంపాక్ట్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫౌండర్ మాస్టర్ మోటివేటర్ గంప నాగేశ్వరరావు, స్ఫూర్తి ఫౌండర్ శ్యామ్ రాథోడ్ ఆధ్వర్యంలో జరిగినటువంటి స్ఫూర్తి ట్రైన్ ది ట్రైనర్ వర్క్ షాప్ 155 హైదరాబాద్ . ఉచిత శిక్షణ తరగతులలో 40 రోజుల ఆన్లైన్ క్లాసులు రెండు రోజుల్లో ఆఫ్లైన్ శిక్షణ పూర్తి చేసుకున్న వాళ్లకు ప్రముఖుల చేతుల మీదగా సికింద్రాబాద్ మినర్వా గ్రాండ్ హెూటల్ లో సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగినది .ఈ శిక్షణ తరగతుల్లో లెజెండ్ 155 బ్యాచ్ నుండి బెస్ట్ ఫర్ఫార్మర్ అవార్డును దామరవంచ గురుకులంలో టీచర్గా చేస్తున్న సుమిత్ర రమేష్ అండ్ బిజినెస్ మాన్ బి ఎస్.రమేష్ కి రావడం జరిగినది. ఇంపాక్ట్ ఫౌండేషన్ అందించే ఉచిత శిక్షణ తరగతులలో ట్రైనింగ్ తీసుకొని గవర్నమెంట్ స్కూళ్లలో విద్యార్థులకు స్కిల్స్ డెవలప్మెంట్, పర్సనాలిటీ డెవలప్మెంట్, కెరీర్ గైడెన్స్ అండ్ మోటివేషనల్ క్లాసులను ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా పిల్లలలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, గోల్స్ అచీవ్మెంట్స్, పరీక్షలలో మంచి మార్కులను ఏ విధంగా సాధించాలి. వాళ్ళ యొక్క జీవితానికి దిశా నిర్దేశలను నిర్ధారించే విధంగా ఉచిత క్లాసులను వారికి ఇవ్వబడును. నవభారత నిర్మాణానికి రాలెత్తి కూలీల మేము అనే నినాదంతో ముందుకు సాగుతున్నటువంటి ఇంపాక్ట్ ఫౌండేషన్ లో మేము భాగస్వామ్యులైనందుకు అదేవిధంగా మన యొక్క జన్మ సార్థత వచ్చి పోవడానికి కాదు బాస్ సమాజానికి ఏదైనా ఇచ్చి పోవడానికి అని గంప సార్ ఆశయంలో భాగంగా మేము కూడా వారి తో పాటు ఉండడం చాలా ఆనందంగా ఉంది. అని దామరవంచ గురుకులంలో టీచర్గా చేస్తున్న సుమిత్ర రమేష్ బిజినెస్ మాన్ బి ఎస్ రమేష్ అన్నారు. గవర్నమెంట్ స్కూల్లో, గవర్నమెంట్ కాలేజీలలో శిక్షణ తరగతుల కొరకు సంప్రదించాల్సిన నెంబర్ 9704907437.

## తెలంగాణ రాష్ట ముఖ్యమంత్రి కి జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట ప్రభుత్వానికి మేమోరండం అందించిన గోర్ సేన

**- గోర్ లంబాడి బాలికను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి గోర్ సేన**
**- మైనర్ గోర్ గిరిజన బాలికను కిడ్నాప్ చేసి హత్యాచారం చేసి హతమార్చి సజీవ దహనం చేసిన నిందితులను వెంటనే పట్టుకొని ఎన్కౌంటర్ చేయాలని డిమాండ్.**
**- కేసును నిర్లక్ష్యం చేసిన మియాపూర్ పోలీస్ స్టేషన్ లోని అధికారులను మెమో జారీ చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్.**
**- మిస్సింగ్ కేసు దర్యాప్తు వేగం పెంచి స్పెషల్ కమిషన్ వేసి సెట్టింగ్ జడ్జి చేత విచారణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించాలని డిమాండ్.**
**- ఈ ఘటనపై తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం వెంటనే స్పందించి ఫోరెన్సిక్ రిపోర్ట్ లను బహిర్గతం చేయాలని డిమాండ్.**
**- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గోర్ గిరిజన మైనర్ బాలిక కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్.**
**- గోర్ గిరిజన ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించాలి, లేనియెడల అసెంబ్లీని ముట్టడించడానికి కూడా వెనుకడుగు వెయ్యదని గోర్ సేన డిమాండ్ చేస్తుంది.**
**మానుకోట జిల్లా ఉపాధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 18,(నిజం చెపుతాం)ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బోడ హరిలాల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మేమోరండం ఇవ్వడం జరిగింది.నడిగడ్డ తండా, మియాపూర్ లో బాణోత్ వసంత హత్య విషయం లో, పెద్దపల్లి జిల్లాలో ఆరేళ్ల బాలికపై అమానుష ఘటన, అదిలాబాద్ లోని జాదవ్ గజెందర్ ఉపాధ్యాయుడి హత్య విషయం లో నేరస్తులపై యావజ్జీవ కఠిన కారాగార శిక్ష పడేలా/ఉరి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి అని గోర్ సేనా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమం లో గోర్ సేనా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు బోడ హరిలాల్ ఉపాధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్ ప్రధాన కార్యదర్శి మోతిలాల్ నాయక్ బయ్యారం మండల అధ్యక్షులు లావుడియా హరిలాల్ , కురివి మండల అధ్యక్షుడు మునావత్ సురేష్. మాలోత్ కిరణ్ కుమార్ అజ్మీరా నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక కష్టాలపై వరుణ్ సందేశ్ ఏమన్నాడంటే?

వరుణ్ సందేశ్ ప్రస్తుతం నింద చిత్రంతో ఆడియెన్స్ ముందుకు వస్తున్నాడు. దర్శక, నిర్మాత రాజేష్ తీసిన నింద మూవీతో జూన్ 21న వరుణ్ సందేశ్ ప్రేక్షకుల ముందుకు రాబోతోన్నాడు. ఆదివారం జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు నిఖిల్ రావడం, స్టేజ్ మీద హ్యాపీ డేస్ మూమెంట్స్ గుర్తు చేసుకోవడం, వరుణ్ సందేశ్ గురించి వితిక స్పీచ్ ఇస్తూ ఎమోషనల్ అవ్వడం అందరికీ తెలిసిందే. ఇక ఇప్పుడు వరుణ్ సందేశ్ తన సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా మీడియాతో ముచ్చటించాడు. ఈ క్రమంలో ఎన్నో విషయాల గురించి స్పందించాడు.వరుణ్ సందేశ్ ఈ నింద సినిమా పట్ల చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నట్టు కనిపిస్తోంది. ఈ చిత్రం చాలా కొత్తగా ఉంటుందని, స్క్రీన్ ప్లే అందరినీ ఆశ్చర్యపరుస్తుందని చెబుతున్నాడు. దర్శక నిర్మాత రాజేష్ ఈ నింద చిత్రాన్ని అద్భుతంగా తీశాడని, టెక్నికల్ పరంగా చాలా బాగుంటుందని అన్నాడు. నిందలో తాను చేసిన పాత్ర చాలా డిఫరెంట్‌గా ఉంటుందని, తన రియల్ లైఫ్ కారెక్టర్‌కు సినిమాలోని పాత్రకి అస్సలు పోలిక ఉండదని అన్నాడు.మొదటి సారిగా స్క్రీన్ మీద కాస్త సీరియస్‌గా, సెటిల్డ్‌గా నటించానని అన్నాడు. ఇంత వరకు తనకు ఫన్నీ, లవర్ బాయ్ పాత్రలనే ఇచ్చారని, మొదటి సారి సీరియస్ లుక్‌లో కనిపించబోతోన్నానని అన్నాడు. రెగ్యులర్ లవ్ స్టోరీలు, లవర్ బాయ్ రోల్స్ చేసి బోర్ కొట్టిందని, మైఖేల్‌లో చేసిన విలన్ రోల్స్ అంటే తనకు చాలా ఇష్టమని చెప్పుకొచ్చాడు.బిగ్ బాస్ షో వల్ల తనకు ఆర్థికంగా ఎంతో కలిసి వచ్చిందని, తన వ్యక్తిత్వం, తన మనస్తత్వం గురించి అందరికీ తెలిసిందని చెప్పుకొచ్చాడు. బిగ్ బాస్ షోకి వెళ్లకముందు తన గురించి ఏవేవో అనుకునే వారని, కానీ ఆ



షోలో తనను చూసి అందరూ ప్రేమించారని, ఆ షోతో తన ఫైనాన్షియల్ కష్టాలు తొలగిపోయాయని అన్నాడు. ఆ టైంలో చేతిలో సినిమాలు లేవని, రెండేళ్లు ఖాళీగా ఉన్నానని, ఇంట్లో డబ్బులు అడిగేవాడ్ని కాదని చెప్పుకొచ్చాడు. బిగ్ బాస్ వల్ల తనకు, వితికకు డబ్బులు బాగానే వచ్చాయని అన్నాడు.

## అర్హత గల వయసు ఉన్న వారందరికీ చదువులు నేర్పించాలి

**- డీఈఓ మీనాక్షి దేవి.**

ధర్మవరం జూన్ 18 (నిజం చెపుతాం) అర్హత గల వయసు ఉన్న బాల బాలికలకు వారందరికీ కూడా చదువును తప్పక నేర్పించాలని డిఈఓ మీనాక్షి దేవి తెలిపారు. ఈ సందర్భంగా "నేను బడికి పోతా""" కార్యక్రమంలో భాగంగా ధర్మవరం మండలంలో అందరూ హెడ్మాస్టర్ లతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ మీటింగ్ 13-6-2024వ తేదీ నుండి 12బి7 2024వ తేదీ వరకు బడికి పోతా అనే కార్యక్రమం పాఠశాల స్థాయిలో జరపాలని తెలిపారు. 6సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల బాలబాలికలందరూ పాఠశాలలో ఉండాలని తెలిపారు.మన ధర్మవరం మండలంలో డ్రాప్ చిల్డ్రన్స్ 2,223 మంది విద్యార్థులను ఇంటింటికీ సర్వే చేసి ,అందరికీ పాఠశాలలో చేర్పించాలని, అదేవిధంగా మధ్యాహ్న భోజనం ఏజెన్సీ విషయంలో ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే ఎంఈఓ లకు తెలియజేయాలని విద్యార్థులందరినీ కూడా యుడైస్ ఆన్లైన్లో పెట్టాలని తెలపడం జరిగింది అని తెలిపారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టర్



రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్ జూన్ 18, (నిజం చెపుతా%శీ%) ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందీప్ కుమార్ ఝా మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి రాగా, కలెక్టర్ మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.

## జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అశోక్ కుమార్ ఐపీఎస్



జగిత్యాల జిల్లా బ్యూరో జూన్ 18(నిజం చెపుతాం): జగిత్యాల జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత, రక్షణే ప్రధాన లక్ష్యమని తెలిపిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్..రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీగా గా నియమించబడిన అశోక్ కుమార్ ఐపీఎస్ ఈరోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ నుండి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ అధికారులు ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ..... జిల్లా పరిధిలోని సామ్యాసుడిని దృష్టిలో పెట్టికోని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయంలోను కఠినంగా వుంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పావని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా, విద్వేషాలను రెచ్చగోట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలియజేసారు.

## కల్కి 2898 ఏడీ' ఫస్ట్ రివ్యూ వచ్చేసింది.. బ్లాక్ బస్టర్ కన్ఫామ్..




ప్రభాస్ కల్కి 2898 ఏడీ మూవీ ఫస్ట్ రివ్యూ వచ్చేసింది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. దీంతో టాక్ బయటకు వచ్చింది. ఈ మూవీ అదిరిపోయిందట. ట్విస్టులు సినిమాకు హైలెట్ అంట. భైరవ పాత్రలో ప్రభాస్ దుమ్ములేపేశాడట. ఇలాంటి సినిమాను తీయడం, ఇలాంటి విజన్‌తో రావడంతో నాగ్ అశ్విన్‌కు మాత్రమే సాధ్యమైందట. నాగ్ అశ్విన్‌కు దండం పెట్టాల్సిందే అన్నట్టుగా సినిమా ఉంటుందట. దగ్గరదగ్గరగా ఈ చిత్రం మూడు గంటల నిడివితో ఉంటుందట. బ్లాక్ బస్టర్ లోడింగ్ అని అంటున్నారు. సెన్సార్ నుంచి ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికేట్ వచ్చింది. కల్కి మీద అసలే అంచనాలేమీ ఏర్పడటం లేదు. పాన్ ఇండియా, పాన్ వరల్డ్ అని ఒకప్పుడు బాగానే ఊదరగొట్టారు. కానీ ఇప్పుడు ఆ రేంజ్‌కు తగ్గ ప్రమోషన్స్ అయితే చేయడం లేదు. కనీసం తెలుగులో కూడా కల్కి హడావిడి కనిపించడం లేదు. ఇంకో తొమ్మిది రోజుల్లోనే సినిమా రాబోతోంది. భారీ క్యాస్టింగ్ ఉంది. కానీ ఒక్క ప్రమోషనల్ ఈవెంట్‌ని కూడా సరిగ్గా ప్లాన్ చేయలేకపోతోన్నారు. బుజ్జి అంటూ ఏదో హడావిడి చేశారు. కానీ ఆ బుజ్జి అంత హైప్ అయితే తీసుకు రాలేకపోయింది.బుజ్జి అండ్ భైరవ అంటూ ఓ వారం రోజులు హంగామా చేశారు. అమెజాన్‌లో వదిలిన యానిమేషన్ ఎపిసోడ్స్ బాగానే ఉన్నాయి. కాంప్లెక్స్ ప్రపంచం, బుజ్జి, భైరవల స్నేహం గురించి చూపించారు. ఆ ఎపిసోడ్స్ పిల్లలకు బాగానే నచ్చేలా ఉన్నాయి. అయితే రెండు వేల కోట్లు కొల్లగొట్టేందుకు సిద్ధంగా ఉండే ఓ మూవీకి ఇంత పూర్ ప్రమోషన్స్? అన్నది అర్థం కావడం లేదు.సౌండ్ చేయకుండా వచ్చి.. కంటెంట్‌తోనే మాట్లాడదామని టీం అనుకుంటోందా? అన్నది కూడా తెలియడం లేదు. ఈ మూవీ మీద భారీ స్థాయిలో బిజినెస్ అయితే జరుగుతోంది. ప్రీ సేల్స్‌తోనే నార్త్ అమెరికాలో రెండు మిలియన్ల డాలర్లకు పైగా రాబట్టేసింది. అలా ఇప్పుడు ఈ చిత్రం ఓపెనింగ్ డేకి ఎన్ని కోట్లు కొల్లగొడుతుందా? అని చూస్తున్నారు. సెన్సార్ నుంచి వచ్చిన ఈ టాక్ అయినా నిజమా? లేదంటే సినిమా టీం కావాలనే ఇలా లీక్ బయటకు ఇచ్చిందా? అన్నది తెలియడం లేదు.